

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 16 ఆగస్టు 2025




## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి**





గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని స్థానిక తారకరామ స్టేడియం నందు శుక్రవారం నిర్వహించిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఉదయం 9 గంటలకు మైదానానికి చేరుకొని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్.వేంకటేశ్వర్, జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజులతో కలిసి త్రివర్ణ పథాకావిష్కరణ చేసి జండా వందనం చేశారు. అనంతరం ప్రత్యేక అలంకరణ శకటంలో మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలను పర్యవేక్షణ చేసి, శాంతి కపోతాలను ఎగురవేశారు. జిల్లా ప్రగతి వివరాలను జిల్లాలో చేపట్టనున్న కార్యక్రమాల కార్యక్రమాల సంక్షిప్త సమాచారాన్ని ప్రజల ముందు ఉంచారు. అనంతరం పరిశ్రమలు, ఏపీఐఐసీ, వ్యవ సాయం, ఉద్యానవనం, ఏపీఎంఐపి, డీఆర్‌డీఏ, మెప్మా, పురపాలక సంస్థ, పర్యాటకం, అగ్నిమాపక శాఖ, విద్యా శాఖ (డీఈఓ),శాఖలచే నిర్వహించిన వివిధ శకటాలు కనువిందు చేశాయి. అందులో తిరుపతి నగరపాలకసంస్థ ఏర్పాటు చేసిన శకటానికి మొదటి బహుమతి, డిఆర్డిఏ మెప్మా సంయుక్తంగా ప్రదర్శించిన శకటానికి రెండవ బహుమతి, అగ్రికల్చర్ వారు ప్రదర్శించిన శకటానికి మూడవ బహుమతి లభించింది. జిల్లా పంచాయతీ, ఏపీఎస్పీడీసీఎల్ శాఖలచే స్వర్ణనారావారిపల్లెకి సంబందించి ప్రదర్శించిన శకటానికి గాను స్పెషల్ జ్యూరీ అవార్డును అందించారు. అనంతరం పోలీసు జాగిలాలు అతిథులకు పుష్పగుచ్ఛం అందించి వందనం చేశాయి. విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. అందులో మొదటి బహుమతి జెండా విశిష్టత జై జవాన్ జై కిసాన్ గురించి నృత్య ప్రదర్శన చేసినందులకుగాను అక్షర్ దామ్ స్కూల్

మిగతా 5లో

## ఆక్రమణకు గురవుతున్న రాజు కాలువ

**పట్టించుకోని అధికారులు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతి నిథ్యం వహిస్తున్న కుప్పంలో రియల్ ఎస్టేట్ భూముల ధరలకు రెక్కలు వచ్చింది. కాలువలు సైతం కబ్జా చేసి.. నిర్మాణాలు సాగిస్తున్నారు. అక్రమార్కులు ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా లేఅవుట్లు వేసుకొని చుట్టుపక్కల ఉన్న డీకేటి , ప్రభుత్వ, రాజు కాలువలను ఆక్రమించుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో అక్రమార్కుల ఆగడాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది.

**ఆక్రమణకు గురవుతున్న రాజుకాలువ...** కుప్పం నియోజకవర్గంలో అక్రమార్కులు డీకేటి భూములు, స్థలాలను ఆక్రమించుకుంటున్నారు. అక్కడితో ఆగకుండా లేఅవుట్ల పక్కన ఉన్న రాజు కాలువను సైతం విడిచిపెట్టడం లేదు. తాజాగా కొంతమంది అక్రమార్కులు రాజు కాలువను ఆక్రమించుకున్న వైనం వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెళితే కుప్పం చెరువుకుపై భాగాల నుంచి నీరు వచ్చి వివిధ కాలువల ద్వారా కిందన ఉన్న దామల చెరువుకు నీరు చేరుతుంది. ఈ క్రమంలో కుప్పం చెరువు కట్టకు కింద ఉన్న ప్రమీల టాకీస్ సమీపంలో ఒక కాలువ ఉంది. లేఅవుట్లు వేస్తున్న అక్రమార్కులు ఈ కాలవను సైతం ఆక్రమించు కుంటున్నారు. కాలువపై నిర్మాణాలు చేస్తూ లేఅవుట్లకు దారులు వేసుకుంటున్నారు. కుప్పం పట్టణానికి

మిగతా 2లో

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

8 లో

**తిరుపతిలో ప్రారంభించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**



## టీటీడీ పరిపాలనా భవనంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

**41 మంది అధికారులు, 278 మంది ఉద్యోగులకు శ్రీవారి వెండి డాలర్, ప్రశంసాపత్రం**


**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి టీటీడీ పరిపాలనా భవనంలో భారత స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఇక్కడి పరేడ్ మైదానంలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. భద్రతా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. టీటీడీ భద్రతాసిబ్బంది చేసిన కవాతు ఆకట్టుకుంది. ఎవిఎస్ఓ క్రిష్ణయ్య పెరేడ్ కమాండర్‌గా వ్యవహరించారు. అనంతరం టీటీడీ ఛైర్మన్ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆ తరువాత విధుల్లో ఉత్తమసేవలు అందించిన వివిధ విభాగాలకు చెందిన 41 మంది అధికారులు, 278 మంది ఉద్యోగులకు, ఎస్వీబీసీలో ఏడుగురు ఉద్యోగులకు ఐదు గ్రాముల శ్రీవారి వెండి డాలర్, ప్రశంసాపత్రం అందజేశారు.

**ఆలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...** సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఎస్వీ సంగీత, నృత్య కళాశాల విద్యార్థినులు “ కట్టెదుర వైకుంఠము కాణాచయిన కొండ..జై అందమంతా

మిగతా 8లో



## జర్నలిస్ట్ గోపీనాథ్‌కు (జాప్) నాయకుల ఘన నివాళి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్, ఇండియన్స్ డే మాసపత్రిక ఎడిటర్ టి.గోపినాథ్ మృతికి జాప్ చిత్తూరు జిల్లా నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనారోగ్యంతో శుక్రవారం ఉదయం గోపీనాథ్ మృతి చెందారు. ఈ క్రమంలో జాప్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీపతి చిత్తూరు జిల్లా అధ్యక్షులు జాన్ బాబు, జిల్లా జనరల్ సెక్రటరీ ఫైరోజ్ భాష, ఉపాధ్యక్షులు జ్ఞాన ప్రకాష్, ఈసీ నెంబర్ కరుణ్ కుమార్‌లు శుక్రవారం మధ్యాహ్నం గోపీనాథ్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జాప్ నాయకులు మాట్లాడుతూ జర్నలిజంలో ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. అనంతరం గోపీనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని నింపారు.



## నారాయణ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నగరి, మేజర్‌న్యూస్:** నారాయణ పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలను ఘణంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పోలాన్న ఎ.పి.యం. డా.వి.శ్రీనివాసులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి భారతదేశం యొక్క ఔన్నత్యాన్ని, భారత వీరుల త్యాగఫలాన్ని తెలియజేసి ప్రతి విద్యార్థి భారత దేశం గర్వించదగ్గ విజయం సాధించాలని తెలిపారు. ప్రిన్సిపల్ కార్తిక్ మాట్లాడుతూ భారత దేశ కృషికి పాటుపడాలని, దేశనాయకుల చరితను విద్యార్థులకు తెలియచేశారు. విద్యార్థులు వివిధ నాయకుల వేషధారణతో అలరించారు. నృత్య, సంగీత, పిరమిడి, వంటి ప్రదర్శసలు అందరిసి అలరించాయి. ఈకార్యక్రమంలో ఆర్ఐ కిరణ్, కో-ఆర్డినేటర్ సుదర్శన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడు జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు.ఆగస్టు 15వ తారీఖున 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను టిటిడి ఘనంగా నిర్వహించింది.



## సి కే బాబు నివాసానికి విచ్చేసిన మంత్రి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్యే సీకే బాబు నివాసానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శుక్రవారం విచ్చేశారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రమైన చిత్తూరుకు విచ్చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్ మర్యాద పూర్వకంగా మాజీ ఎమ్మెల్యే సీకే బాబు నివాసానికి విచ్చేశారు. మంత్రి సికే దంపతుల యోగ క్షేమాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోలా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## ఏడి జయరాజ్‌కు ఉత్తమ సేవకు ప్రశంసా పత్రం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లా సర్వే విభాగంలో ఉత్తమ సేవ అందించినందుకు గాను జిల్లా సర్వే ఏడి జయరాజ్‌కు 79వ స్వాతంత్ర దినోత్సవవేడుకలలో భాగంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం పోలీస్ ఫర్ గ్రౌండ్ నందు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. జిల్లా సర్వే శాఖ ఏడి జయరాజ్ మీడియాతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రీ సర్వే, సర్వేకు సంబంధించి విశిష్ట సేవలు అందించినందుకు గాను తనకు ప్రశంసా పత్రాన్ని అందజేయడం ఆనందంగా ఉందని జిల్లా సర్వే విభాగం ఏడి జయరాజ్ తెలిపారు.



## సుమన్‌కు ఉత్తమ ఎస్ఐగా అవార్డు

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎస్ఆర్ పురం ఎస్ఐ సుమన్ ఉత్తమ అవార్డును పొందారు చిత్తూరు జిల్లా పెరేడ్ మైదానంలో శుక్రవారం జరిగిన వేడుకల్లో ఈ అవార్డును ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా ఎస్పీ మణికంఠ సమక్షంలో ఉత్తమ అవార్డు ఆయన తీసుకోవడం జరిగింది. ఎస్ఐని ఎస్ఆర్.పురం పోలీస్ స్టేషన్ సిబ్బంది మండల స్థాయి అధికారులు ఎస్ఆర్ పురం నాయకులు పలువురు అభినందించారు.



## ఆక్రమణకు గురవుతున్న రాజు కాలువ

(మొదటిపేజీ తరువాయి)

ఆనుకొని ఉన్న ఈ కాలువపై నిర్మాణాలు చేపడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. విలువైన భూములు కావడంతో అధికారులు యదేచ్ఛగా ఆక్రమణకు దిగారు. దీంతో వర్షం నీరు వస్తే బయటికి పోయే వీలు లేకుండా పోయింది.

**పట్టించుకోని అధికారులు...** కుప్పం పట్టణానికి ఆనుకొని... రోడ్డుకు పక్కనే విలువైన రాజు కాలువ ఆక్రమణకు గురైన రెవిన్యూ, మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదు. పట్టించుకోకపోగా అక్రమార్కు లకు వత్తాసు పలకడం చర్చనీయాంశంగా మారింది. కుప్పానికి ఆనుకొనే అత్యంత విలువైన రాజు కాలువ ఆక్రమణకు గురైన పట్టించుకోవడం లేదని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని రాజు కాలువ ఆక్రమణలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



## ఎంతో మంది మహానుభావుల త్యాగానికి ప్రతీక మన దేశ స్వాతంత్ర్యం

**కుప్పం,మేజర్‌న్యూస్:** మన దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను స్మరించుకుంటూ వాళ్ల త్యాగాల వల్ల మనం ఈరోజు స్వేచ్ఛగా జీవిస్తున్నామని బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బీసీ నాగరాజు, వైస్ చైర్మన్ సునీల్ రాజ్ లు పేర్కొన్నారు. శుక్రవారం కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వారు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రాణత్యాగం చేసిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి పౌరుడు దేశ అభివృద్ధి ఐక్యత శాంతి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మనమందరం ఏకతా భావంతో ముందుకు సాగితేనే నిజమైన స్వాతంత్రం సార్థకం అవుతుందని చెప్పారు. దేశభక్తి అంటే కేవలం మాటల్లో కాదు మన మనసుల్లోనూ నిజాయితీగా క్రమశిక్షణతో పరస్పర గౌరవంతో కొనసాగడమే అని వారు తెలిపారు.






## భారతదేశం ప్రగతి యువత చేతుల్లోనే : డాక్టర్ తిప్పారెడ్డి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** భారతదేశం ప్రగతి అనేది యువత చేతుల్లోనే ఉంటుందని అంబేద్కర్ లా కాలేజీ చైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి అభిప్రాయపడ్డారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గ్లోబల్ లా కళాశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ డాక్టర్ రామసాని తిప్పారెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న భారతదేశం ప్రపంచ లీడర్ గా ఎదిగే దిశగా అడుగులు వేస్తుందని అన్నారు .ఆత్మనిర్భర భారత్ ను మనం చూస్తున్నామన్నారు. భారత దేశంలో 120 పైగా మాతృభాషలు గల దేశంగా, భిన్న సంస్కృతుల మేళవింపుగా సాగుతూ భిన్నత్వంలో ఏకత్వంతో,వసుదైక కుటుంబ భావనలో ప్రపంచదేశాలకు మార్గదర్శిగా వుందన్నారు. మన స్వాతంత్ర్య సమర వీరులు, త్యాగధనులు సమానత్వం, సమన్యాయంపై చేసిన పోరాటం మరువలేనిదన్నారు. వారి ఆశయాలను నెరవేర్చేందుకు మనం కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి లోకేష్ మార్గదర్శనంలో వికసిత ఆంధ్రప్రదేశ్ – 2047" ప్రణాళికతో మన రాష్ట్రాన్ని, పారిశ్రామికంగా, ఉపాధి అవకాశాల పరంగా డ్రోన్‌టెక్నాలజీ, క్వాంటం టెక్నాలజీ దిశగా ముందుకు తీసుకెళ్లే విధంగా లక్ష్య నిర్దేశం చేసుకున్నారన్ని తెలిపారు. ఈ వేడుకల్లో చైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బిజయకుమార్ బెహరా, సెక్రెటరీ లక్ష్మీ ప్రశస్త, లా కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## హామీల అమలులో కూటమి ప్రభుత్వం సూపర్ : ఎమ్మెల్యే

**గూడూరు , మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం సూపర్ అని ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం గూడూరు ఆర్టీసి డిపోలో "స్త్రీ శక్తి" పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల కోసం అన్ని విధాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నదని ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. ఆర్టీసి బస్‌లలో ఉచిత ప్రయాణానికి ప్రభుత్వం అమలుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు చిత్త శుద్ధితో అమలు చేస్తున్నా ప్రతిపక్షం సిగ్గులేని విమర్శలు చేస్తున్నట్లు విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఇప్పటికే ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి గీతాకుమారి, సిఐలు కిషోర్‌కుమార్, శేఖర్‌బాబు, ఎస్ఐలు, ఆర్టీసి డిఎం వెంకటేశ్వర్లు, పురపాలక సంఘం కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎంఆర్‌ఓ ఆర్‌వి ప్రసాద్, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురాజు, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, మట్టం శ్రావణి, లీలావతి, భారతి, చెరుకూరు పద్మజ పాదర్తి కోటారెడ్డి, కిషోర్‌నాయుడు, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీమ్, పట్టాభిరెడ్డి, ఆర్టీసి అధికారులు సిబ్బంది, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మురళీకృష్ణకు ఉత్తమ సేవా పురస్కారంపై హర్షం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను చిట్టమూరు మండల పరిషత్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ పి.మురళీకృష్ణ శుక్రవారం గూడూరులో ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా చేతులమీదుగా సేవా పురస్కారం అందుకోవడంపై మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, అధికారులు పలువురు హర్షం వ్యక్తం చేసి మురళీకృష్ణకు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. విధి నిర్వహణలో అంకిత భావం, అందరికీ అందుబాటులో క్రమశిక్షణతో సేవలందించిన మురళీకృష్ణను గుర్తించి ఉత్తమ సేవా పురస్కారం అందించడం అభినందనీయమన్నారు.




## పిఎసిఎస్ పర్సన్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పిఎసిఎస్) పర్సన్ ఇన్‌చార్జ్‌గా కొండా రామచంద్రారెడ్డి బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం ఉదయం పిఎసిఎస్ సిఇఓ రామానాయుడు ఆధ్వర్యంలో కొండా రామచంద్రారెడ్డిచే బాధ్యతలు చేపట్టారు. పర్సన్ ఇన్‌చార్జ్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సహకార సంఘంలో అందరి సహాయ సహకారాలతో రైతులకు మెరుగైన సేవలు అందించడమే కాకుండా సహకారం సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పిఎసిఎస్ కమిటీ సభ్యులుగా దర్సి రమణయ్య, వీరరాఘవయ్యలు బాధ్యలు చేపట్టారు. జిల్లా రైతుసంఘం నాయకుడు పట్టాభి రెడ్డి, బిసి సెల్ నాయకులు మునిశేఖర్ గౌడ్, పిఎసిఎస్ సిబ్బంది మల్లిఖార్జున్‌రావు, రాధయ్య, సలీమ్ పాల్గొన్నారు.



## మేరుగ ఆనందరావుకు నివాళి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, వైయస్సార్సీపీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరుగ మురళీధర్ తండ్రి ఆనందరావు అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. వైయస్ఆర్సీపీ చిట్టమూరు మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మండల నాయకులు పలువురు శుక్రవారం రాపూరులోని ఆయన నివాసంలో ఆనందరావు భౌతికయానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆనందరావు మృతి కుటుంబానికి తీరని లోటని పలువురు ఆయన మృతికి సంతాపం,కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డితో పాటు చిట్టమూరు జడ్పిటిసి చిప్పల వెంకటయ్య, బిజికెపాళెం సర్పంచ్ మణి,నాయకులు వాకాటి అష్విన్ రెడ్డి, మాచిరెడ్డి సుధీర్ రెడ్డి, లోకేష్ రెడ్డి, అనిల్‌రెడ్డి, పులి రమేష్, కస్తూరయ్య, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## వెంకటేష్ బాబు ఉత్తమ సేవలకు పురస్కారం

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చిట్టమూరు తహశీల్దార్ కార్యాలయంలో టైపిస్టు, కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న కే.వెంకటేష్ బాబు ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం పొందారు. శుక్రవారం తిరుపతి పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి చేతుల మీదగా జిల్లాస్థాయి ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్‌గా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వెంకటేష్ బాబు (స్వామి)ను రెవెన్యూ అధి కారులు, బంధువులు,స్నేహితులు అభినందించారు.



## ఉత్తమ గురుకుల ప్రిన్సిపాల్‌గా ఏవిఎల్

**కోట, మేజర్‌న్యూస్:** 79వ స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ చేతుల మీదుగా శుక్రవారం గురుకుల ఉత్తమ ప్రిన్సిపాల్‌గా వెంకటేశ్వర్లు అవార్డును అందు కున్నారు. ప్రిన్సిపాల్ ఏవీఎల్ మాట్లాడుతూ వృత్తి రీత్యా ఉపాధ్యాయుడిగా మొదలై ప్రిన్సిపాల్‌గా చేసిన సేవలను ప్రభుత్వం గుర్తించి పుష్కరం అందజేసిన అబ్దుల్లా ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఉత్తమ అవార్డు పురస్కారం అందుకున్న వెంకటేశ్వర్లకు శ్రేయోభిలాషులు, పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.




## ఉత్తమ ఉపాధ్యాయుడిగా మధుకర్

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వల్లిపేడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.మధుకర్ ఉత్తమ ఉపాధ్యాయుడుగా సబ్‌కలెక్టర్ రాఘవేంద్ర మీనా చేతుల మీదు ప్రశంసా పత్రం అందుకున్నారు. శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గూడూరులో ప్రభుత్వం స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సబ్‌కలెక్టర్, ఎంఎల్ఏలు ప్రశంసా పత్రం అందచేశారు. అవార్డు గ్రహీత మధుకర్‌కు పలువురు ఉపాధ్యాయులు, సన్నిహితులు మిత్రులు, వల్లిపేడు పాఠశాల విద్యా కమిటీ ఛైర్మెన్ బండి మురళి అభినందనలు తెలిపారు.




# ఘనంగా 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నిర్వహించిన వేడుకలకు ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ ముఖ్యఅతిధిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగనిరతిని కొనియాడుతూ వాళ్ల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఎంఎల్ఏ సూచించారు. ప్రతి ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించు కోవడమే కాకుండా ఒక లక్ష్యం ఏర్పరచుకుని పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం లక్ష్యంగా అధికారులు పని చేయాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డివిజన్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించి సత్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ శాఖలు, పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు, స్టాల్స్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి గీతాకుమారి, తహసిల్దార్ ఆర్‌వి ప్రసాద్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శేఖర్‌బాబు, డివిజనల్ అభివృద్ధి అధికారి వాణిరెడ్డి వివిధ శాఖల అధికారులు తెలుగుదేశం నాయకులు పులిమి శ్రీనివాసులు, శీలం కిరణ్‌కుమార్, బిల్లు చెంచురామయ్య, మస్తాన్‌నాయుడు, కరుణాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లురాజు, అబ్దుల్ రహీమ్, మట్టం శ్రావణి. గుండాల లీలావతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది హాజరైనారు.






## అరుంధతి ఫౌండేషన్‌కు ప్రశంసా పత్రం

**రేణిగుంట, మేజర్ న్యూస్:** తిరుపతిలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా చేపట్టిన జిల్లా యంత్రాంగం. ఈ వేడుకల్లో అరుంధతి ఫౌండేషన్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ సంస్థకు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఉత్తమ ఎన్జీఓగా ప్రశంస పత్రాన్ని అందించారు.పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం చేస్తున్న సేవకు గాను దక్కిన గౌరవం అని అరుంధతి ఫౌండేషన్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ వ్యవస్థాపకులు మాదాసి ప్రసాదరావు, డైరెక్టర్ యాసారపు వెంకటేష్ తెలిపారు.




## జిల్లా సహకార బ్యాంకులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు సహకార బ్యాంకులో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బ్యాంకు చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేస్తూ, ప్రధాన కార్యాలయంలో జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అమాస రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ప్రతి ఇంటి మీదా మువ్వన్నెల పతాకం సగర్వంగా ఎగురుతోందని, ఈ 79 సంవత్సరాల్లో సాధించిన ప్రగతిని దేశ ప్రజలు గుర్తు చేసుకుంటోన్నారని, మనం పీల్చే స్వేచ్ఛ వాయువుల వెనక ఎంతోమంది ప్రాణత్యాగము ఉందన్నారు. ప్రతి ఏడాది ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించుకున్న ప్రతిసారీ ఆ త్యాగధనులను అందరం ఒకసారి గుర్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ సంవత్సరం బ్యాంకు రూ.4,460 కోట్లు వ్యాపారాభివృద్ధి లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగిందని అందులో రూ.1,260 కోట్లు డిపాజిట్లు రూ.3200 కోట్లు వ్యవసాయ వ్యవసాయేతర ఋణాలు అందించనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమములో ముఖ్య కార్యనిర్వహణాధికారి సి.శంకరబాబు, ఇ.మనోహర్ గౌడ్ జి.యం. యం.సురేష్ బాబు, ఏ.జి.యం. బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన వాకాడులో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకొని జాతీయ జెండాలను ఎగరవేశారు. మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీడీఓ శ్రీనివాసులు జెండాను ఎగరవేసి నాటి మహనీయుల త్యాగాలఫలాలే స్వాతంత్రం వచ్చిందని పిల్లలకు సందేశాన్ని ఇచ్చారు. అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఎక్సైజ్ ప్రొహిబిషన్ కార్యాలయం, ఎన్ఆర్ఈజీఎస్, వెలుగు, ప్రభుత్వ పాఠశాలలు, గ్రామ సచివాలయాలు, ప్రభుత్వాసు పత్రులలో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగరవేసి పిల్లలకు చాక్లెట్లు పండ్లు పంచారు. తాసిల్దార్ కార్యాలయంలోని జండాను ఎగరవేసిన తర్వాత పిల్లలకు నోట్స్, బ్యాగు, పెన్ను, పెన్సిల్ ఆర్ఐ అఖిల్ ఆధ్వర్యంలో ఇన్చార్జి తాసిల్దార్ రఫీ, ఎస్ఐ నాగబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు.




# వాడవాడలా ఘనంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను తహసిల్దార్ శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్‌బాబు, ఆర్ఐ పూర్ణచంద్ర, మండల సర్వేయర్ మల్లిఖార్జున్‌రావు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

**పోలీస్‌స్టేషన్‌లో...** చిల్లకూరు పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ సురేష్‌బాబు జాతీయ పతాకావిష్కరణ గావించారు.

**సంస్థల్లో...** మండలపరిధిలోని వివిధ సంస్థలు, ప్రభుత్వ వైద్యశాలలు, పాఠశాలల్లో ఆయా పాఠశాలల విద్యా కమిటీల ఛైర్మెన్లు, సంస్థల ప్రతినిధులు పతాకావిష్కరణ గావించారు.



## యువతతోనే దేశ ప్రగతి సాధ్యం : వీసీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రపంచానికి దీటుగా అన్ని రంగాలలో అద్భుతంగా వికసిస్తున్న భారతదేశ ప్రగతి యువతతోనే సాధ్యమని విసి అప్పారావు తెలిపారు. ఎస్వీయూలోని నెహ్రూ ప్లాజా వద్ద శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం చేశారు. ఆయన మాట్లాడుతూ దేశంలో 120 పైగా మాతృభాషలు కలిగిన భారతదేశంలో భిన్న సంస్కృతుల మేళవింపుగా సాగుతూ భిన్నత్వంలో ఏకత్వంతో వసుదైక కుటుంబ భావనలో ప్రపంచదేశాలకు మార్గదర్శిగా వుంద న్నారు. బోధన పరిశోధన రంగాలలో సాధించిన ప్రగతిని పొందిన ర్యాంకులను వివరించారు. విద్యార్థుల మెరుగైన నైపుణ్య అభివృద్ధికి అనేక ఎంఓయులు, కోర్సులతో ఎస్వియు అభివృద్ధి పథంలో పయనిస్తుందని తెలిపారు. ఇందులో రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, డీన్లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి చేతుల మీదుగా (ఏఎస్ఐ)ఎన్వి శ్రీ దేవికి ప్రశంస పత్రం



**చిత్తూరు(క్రైమ్), మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా (ఏఎస్ఐ) ఎన్.వి. శ్రీ దేవి కృషి, క్రమశిక్షణ, సేవా భావానికి గుర్తింపుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ ప్రశంస పత్రాన్ని అందజేశారు.79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం చిత్తూరు పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో ఘనంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి స్వయంగా వేదికపైకి పిలిచి శ్రీ దేవిని సత్కరించారు. విధి నిర్వహణలో చూపుతున్న పట్టుదల, ప్రజలతో మమేకం అవుతూ సమస్యల పరిష్కారంలో చూపుతున్న చొరవ, కేసుల దర్యాప్తులో చిత్తశుద్ధి, మహిళా భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడంలో ఆమె కృషి పోలీసు విభాగానికి ఆదర్శమని మంత్రి ప్రశంసించారు.శ్రీ దేవి తన వృత్తి ప్రస్థానంలో ఎల్లప్పుడూ ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ, సహచర సిబ్బందితో సమన్వయం కలిగి, ఎలాంటి ఒత్తిడి పరిస్థితుల్లోనైనా ధైర్యంగా పనిచేసే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. ముఖ్యంగా, ఇటీవల పట్టణంలో జరిగిన మహిళల భద్రత అవగాహన కార్యక్రమాల రూపకల్పనలో ఆమె కీలక పాత్ర పోషించారు. అదేవిధంగా, అత్యవసర పరిస్థితుల్లో స్పందన సమయాన్ని తగ్గిస్తూ, బాధితులకు త్వరిత సహాయం అందించడంలో ఆమె ముందుండటం ప్రజల అభినందనలను పొందారు.ఈ సందర్భంగా పోలీస్ ఉన్నతాధికారులు, సహచర సిబ్బంది, స్థానిక ప్రజలు ఆమెను అభినందించారు. మంత్రి సత్య కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం తనకు గౌరవంగా భావిస్తున్నానని శ్రీ దేవి తెలిపారు. ఈ గుర్తింపు మరింత కృషి చేయడానికి ప్రేరణనిచ్చిందని, ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు సహకారం అందిస్తానని ఆమె సంకల్పబద్ధంగా అన్నారు.

## ఎందరో త్యాగఫలమే స్వాతంత్ర్యం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎందరో మహానుభావుల త్యాగఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు చెప్పారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం క్రీడాకారులు, డీఎస్ఏ అధికారులతో కలిసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ శశిధర్, టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, తెలుగు యువత నాయకులు తోట వాసుదేవ, రంజిత్ నాయుడు, హేమంత్ రాయల్, లోకేష్ రాయల్, గోపీకృష్ణ పాల్గొన్నారు.

## ఏర్పేడులో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధికారి సౌభాగ్యం ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల ప్రజా పరిషత్ కార్యాలయం అధికారులు, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు నాగ రాజు నాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి, టిడిపి నాయకులు పున్నారావు, సర్పంచి, ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రైమరీ హెల్త్ సెంటర్ మంజూరుకు మంత్రికి వినతి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవలంపేట గ్రామంలో ఆరోగ్య కేంద్రాన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్ గా అప్ గ్రేడ్ చేయాలని జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ ఆదేశాలతో గ్రామ ప్రజలు ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్‌కు వినతిపత్రం ఇచ్చారు. దేవళంపేట గ్రామ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తే రోగులకు మెరుగైన వైద్యం అందుతుందని, చిత్తూరు, తిరుపతి లాంటి పట్టణాలకు వెళ్ళవలసిన అవసరం ఉండదని మంత్రికి విన్నవించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మరకాలకుప్పం సుధాకర్, దేవళంపేట టిడిపి యువ నాయకుడు భాష్యం సతీష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్వీయూలో హాస్టల్ భవనం ప్రారంభం

### – హాస్టల్ భవనానికి శ్రీపద్మావతి సముదాయంగా నామకరణం : విసి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలోని ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల కోసం నూతనంగా నిర్మించిన శ్రీపద్మావతి మహిళ హాస్టల్ భవనాన్ని శుక్రవారం ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ముఖ్య అతిథులుగా హాజరై హాజరై పూర్వవిద్యార్థుల సంఘం శివరామి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి అప్పారావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థినుల కోసం మొదటి దశలో 28 గదులు హాస్టల్ సముదాయాన్ని ప్రారంభించామని తెలిపారు. గతంలో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగి నేడు చదువుకుంటున్న విద్యార్థుల కోసం హాస్టల్ భవనాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ హాస్టల్ సముదాయానికి శ్రీపద్మావతి మహిళా హాస్టల్ గా నామకరణం చేశామన్నారు. ఇందులో 28 గదులు, డైనింగ్ హాలు, రిక్రియేషన్ గది ఉన్నాయని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థులు 25 కోట్ల రూపాయలతో 130 గదులతో, 520 మంది విద్యార్థినులు ఉండేలా వసతి సముదాయాన్ని నిర్మించారన్నారు. ఈ నిర్మాణం ఎస్వియూ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థుల ఐక్యతకు మాతృసంస్థపై వారికి వున్న ప్రేమకు నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య జి. శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య సుబ్బారావు, పూర్వ విద్యార్థుల కమిటీ నుండి ఆచార్య ఆర్వీయస్ సత్యనారాయణ, ఆచార్య దామోదర్ రెడ్డి, ఆచార్య కె. ఎం. భాను, యూనివర్సిటీ ఇంజనీర్ తాండవ కృష్ణ, ట్రెజరర్ ఆచార్య హేమ పాల్గొన్నారు. ఈ నిర్మాణానికి సుమారు 50 లక్షల రూపాయలు పైగా విరాళాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. లక్ష్మణరావు, గోపాల్ రెడ్డి, నిత్యానంద రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, గంగిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, బలరామిరెడ్డి, దామోదర, దేవేంద్రనాథ్ రెడ్డి, ప్రసన్నకుమార్, జనార్ధన్ రెడ్డి దేశ విదేశాల్లో ఉన్న ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థులు పక్షాన కోటి రూపాయలు విరాళంగా ప్రకటించారు. ఇందులో అమెరికా కెనడా హైదరాబాద్ బెంగళూరు చెన్నై ప్రాంతాలకు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా దేవస్థానం అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌లో ఈవో టి బాపిరెడ్డిచే జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి ఆర్డిఓ కార్యాలయంలి శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హాజరై జెండా ఎరుగరవేశారు. పోలీస్ వందనం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్వీకరించారు. ఈ ఉద్యోగులకు ఉత్తమ సర్టిఫికెట్ లు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. రిపబ్లిక్ క్లబ్‌లో అధ్యక్షులు డాక్టర్ బి. జె.ప్రసాద్ కార్యదర్శి మన్మథ రావుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గుర్రప్ప శెట్టి, కాసరం రమేష్, బి గుణ శేఖర్ రెడ్డి, సూరా రమేష్, షేక్ అన్వర్ హుస్సేన్ (ఎంఐఎం), ఆర్టీసీ మాజీ ఉద్యోగి చంద్ర, అంజూరు సుధాకర్, రమణయ్య నాయుడు, జూలుగంటి సుబ్బారావు, కే.గోపాల్, సైమా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి రిపబ్లిక్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బిజె ప్రసాద్, కార్యదర్శి మన్మథరావు, కార్యవర్గ సభ్యులు జి.కృష్ణ కుమార్, ఎం.దుర్గాప్రసాద్,వి.నరేంద్రబాబు, పి.రవీంద్రబాబు,పి.బి పార్థసారథి, విమురళి నాయుడు, సిమునిక్రిష్ణారెడ్డి, వివిఎస్ ఎన్ ప్రసాద్, కే.చిరంజీవి హాజరైయ్యారు. శ్రీశ్రీకాళహస్తి ది స్కూల్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం ది స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం, కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి కరస్పాండెంట్ జనార్ధన్ రావు జేపవార్ పతాక ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ ఎందరో త్యాగధనులు ఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చిందని, ఈ స్వేచ్ఛను మనం కాపాడు కోవాలన్నారు. గత సంవత్సరం పదవ తరగతి లో 595, 588 మార్కులు సాధించిన ఎం.దయాశంకర్ కి 50 గ్రామ్, పి.గీర్వాణి సాయి కి 20 గ్రామ్ వెండి పతకాలు బహుకరించారు. కార్యక్రమంలో హెడ్మిస్ట్రెస్ పి. విశాల, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## తిరుపతి నగరపాలక సంస్థలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఉదయం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మేయర్ డాక్టర్ శిరీష త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కమిషనర్ ఎన్.మౌర్య, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు ఎస్.కె.బాబు, నారాయణ, నరేంద్ర, శైలజ, రేవతి, కాంచన, అధికారులు పాల్గొని జెండా వందనం చేశారు. అనంతరం విధుల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎంతో మంది మహనీయుల త్యాగాల వలన మనకు స్వాతంత్రం వచ్చిందని అన్నారు. వారిని స్మరించుకుంటూ మన కర్తవ్యాన్ని నిర్వర్తించాలని అన్నారు. కష్టపడే తత్వం, సాయం చేసే గుణం.కలిగి ఉండాలని అన్నారు. మన పూర్వీకుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ మన దేశాన్ని అభివృద్ధి చేసేందుకు కంకణ బద్ధులు కావాలని పిలుపునిచ్చారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ గొప్ప గొప్ప మహానుభావులు పలు చోట్ల పోరాటాలు చేయడం వల్లే నేడు మనం స్వేచ్ఛగా జీవనం సాగిస్తున్నామని అన్నారు. ప్రతి ఉద్యోగి ఎప్పుడూ ప్రజలకు సేవ చేయాలని అన్నారు. 2047 కు పేదరికం లేకుండా చేయాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకునేందుకు అందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, డి.ఈ.లు, ఏసీపీలు, నగరపాలక సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం వైష్ణవి దేవి ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు

**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి అభయాంజనేయ స్వామికి నాగభైరవ స్వామి పంచామృత అభిషేకాలు జరిగాయి. చౌడేపల్లి పుంగనూరు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈరోజు ఉభయదారుడుగా పెద్ద కొండ మారి కి చెందిన పోస్ట్ మాస్టర్ వసంత లక్ష్మిగా వ్యవహరించారు.







# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మొదటిపేజీ తరువాయి....**

చంద్రగిరి వారికి, రెండవ బహుమతి ఎస్ జి ఎస్ స్కూల్ తిరుపతి వారికి,మూడో బహుమతి ఎస్ఓఎస్ స్కూల్ ఏర్పేడు వారికి అందించడం జరిగినది. అనంతరం వివిధ శాఖల అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.డాగ్ షోకు ప్రత్యేక బహుమతి దక్కింది.పశుసంవర్ధక శాఖ స్టాల్ కు మొదటి బహుమతి,డ్వామా శాఖ స్టాల్ కు రెండవ బహుమతి, ఐసిడిఎస్ వారు ఏర్పాటుచేసిన స్టాల్ కు మూడవ బహుమతి దక్కింది.ఈ సందర్భంగా డీఆర్‌డీఏ-సెర్ప్ డీఆర్‌డీఏ - మెప్మా శాఖల ద్వారా పలు పథకాల కింద లబ్ధిదారులకు మెగా చెక్కులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అందజేశారు. డీఆర్‌డీఏ-సెర్ప్ ద్వారా బ్యాంక్ లింకేజ్ పథకం కింద 410 సంఘాలకు చెందిన 38,090 మందికి రూ.700.64 కోట్ల రుణాలు మంజూరు, స్త్రీనిధి పథకం కింద 2,990 సంఘాలకు చెందిన 14,934 మందికి రూ.103.10 కోట్ల రుణాలు మంజూరు, మహిళల ఆధ్వర్యంలోని వ్యాపారుల ప్రోత్సాహ పథకం కింద 2,006 మందికి రూ.31.00 కోట్లు, ఉన్నతి పథకం కింద 282 మందికి రూ.2.24 కోట్లు, గుడ్ల బండ్లు పంపిణీ పథకం కింద 10 మందికి రూ.5.00 కోట్లు మంజూరు. మొత్తం 3,400 సంఘాలకు చెందిన 55,322 మందికి రూ.841.98 కోట్లు మంజూరు,డీఆర్‌డీఏ-మెప్మా ద్వారా బ్యాంక్ లింకేజ్ పథకం కింద 1,146 సంఘాలకు చెందిన 11,460 మందికి రూ.181.34 కోట్ల రుణాలు చేయబడింది.మొత్తంగా, ఈ రెండు విభాగాల ద్వారా కలిపి 4,546 సంఘాలకు చెందిన 66,782 మందికి రూ.1,023.32 కోట్ల మెగా చెక్కులను అందజేశారు. అనంతరం పోలీస్, DWMA, నైపుణ్య అభివృద్ధి,పట్టు పరిశ్రమ,చేనేత ,అటవీ,పశుసంవర్ధక, ఏడి, పట్టుపరిశ్రమ, ICDS, మత్స్య శాఖ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ బి. కళ్యాణ్ చక్రవర్తి, తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పసుపు లేటి హరిప్రసాద్,రజక కార్పొరేషన్ చైర్మన్ కె.చంద్ర, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నర్సింహయాదవ్, పరిశ్రమలు, మౌలిక వనరుల కల్పన డైరెక్టర్ డాక్టర్ స్రవంతి,ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారి,జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్,ఎస్పీ హర్ష వర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశి, మునిసిపల్ కమిషనర్ మౌర్య, డిఆర్ఓ నరసింహులు తదితరరులు పాల్గొన్నారు.







## నవంబర్ నెల దర్శన కోటా విడుదల వివరాలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** నవంబర్ నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన నవంబర్ నెల కోటాను ఆగస్టు 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్‌లో విడుదల చేయనుంది.ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఆగస్టు 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు.ఈ టికెట్లు పొందిన వారు ఆగస్టు 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయి.

**21న ఆర్జిత సేవా టికెట్ల విడుదల:** కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను ఆగస్టు 21న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది. 21న వర్చువల్ సేవల కోటా విడుదల: వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను ఆగస్టు 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 23న అంగప్రదక్షిణం టోకెన్లు అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను ఆగస్టు 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. శ్రీవాణి టికెట్ల ఆన్ లైన్ కోటా శ్రీవాణి ట్రస్టు టికెట్ల ఆన్ లైన్ కోటాను ఆగస్టు 23వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది. వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను ఆగస్టు 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 25న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల....ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను ఆగస్టు 25న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను ఆగస్టు 25న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

## వెలుగు సిబ్బందికి దేశభక్తి లేదేమో

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని వెలుగు కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు దేశభక్తి లేదేమో అని ఆలోచిస్తే లేనట్టే కనిపిస్తుంది. భారత దేశ వ్యాప్తంగా వాడ వాడలా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో అంగ రంగ వైభవంగా నిర్వహించాలని అధికారులుకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేస్తే మండలంలోని వెలుగు కార్యాలయంలో, ఎన్ఆర్‌జిఎస్ కార్యలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అధికారులు నిర్వహించలేదు. ప్రతి కార్యలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేయాలని ప్రభుత్వ ఆదేశించిన అధికారులు పట్టించుకోలేదు.ఈ విషయమై అధికారులను వివరణ కోరగా ఎలాంటి స్పందన లేదు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే అమర్

**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరులో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పలమనేరు ఏరియా ఆసుపత్రిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి



వందన సమర్పణ చేశారు. అదేవిదంగా భరతమాత మరియు జాతీయ నాయకుల చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎంతోమంది త్యాగ ఫలితంతో సాధించుకున్న స్వాతంత్ర ఫలాలను నేడు మనం అనుభవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ మమతా రాణి, ఆసుపత్రి కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్, చంద్రకళ,వైద్యులు సుబ్రమణ్యం, శారద,లతో పాటు బాలాజీ కోపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు అర్వీ బాలాజీ, మున్సిపల్ కమిషనర్ ఎన్.వి రమణ రెడ్డి, డి.ఎస్.పి దేగల ప్రభాకర్ లతో పాటు కూటమి పార్టీ నాయకులు ఖాజా, కుట్టి, గిరి, బి ఆర్ సి కుమార్, కిరణ్, భాస్కర్ యాదవ్, నదీమ్, తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడల రెపరెపలాడిన జాతీయ జెండా

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** పెళ్లకూరు మండలంలోని వాడ వాడల 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి పంచాయతీ నందు త్రివర్ణ పతాకం వాడ వాడలా ఎగవేశారు. ఇందులో భాగంగా మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై నాగరాజ్ ఆధ్వర్యంలో, తహసీల్దార్ కార్యాలయం నందు సీ. హెచ్ హరికృష్ణ ఆధ్వర్యంలో, ఎంపీడీవో కార్యాలయంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా ఆధ్వర్యంలో పెళ్ళకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి సుజాత



ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అదేవిధంగా మండలంలోని చెంబేడు గ్రామం నందు బిజెపి మండల అధ్యక్షులు కలిచేటి నరసింహులు,జనసేన మండల అధ్యక్షులు విజయ్ మల్లాం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు.



## తహసీల్దార్ కు ప్రశంస పత్రం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** ఉద్యోగ భాద్యతల్లో ఉత్తమ సేవలకుగాను తహసీల్దార్ సీ.హెచ్ హరికృష్ణ ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు స్థానిక రెవిన్యూ కార్యాలయం నందు పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మంత్రి ఆనంరాం నారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్ సువర్ణ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు.పెళ్లకూరు తహసీల్దార్ సీ.హెచ్ హరికృష్ణ ప్రశంస పత్రం అందుకోవడంతో రెవిన్యూ సిబ్బంది, మండలంలోని ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వెదురుకుప్పం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు నాటకాలను ప్రదర్శించారు. బ్రిటిష్ వారిని ఎదిరించి స్వాతంత్రాన్ని తెచ్చిపెట్టిన మహనీయులను కొని యాడారు. తహసిల్దారు కార్యాలయంలో తాసిల్దార్ బాబు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పురుషోత్తం, వెదురుకుప్పం పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ వెంకటసుబ్బయ్య, డిగ్రీ, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జెండాను ఎగరవేసి వందనం చేశారు. దేవళం పేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో కరస్పాండెంట్ గుణశేఖర్ విద్యార్థుల చేత స్వతంత్ర దినోత్సవ గేయాలను ఆలపింప చేశారు. మండలంలోని సచివాలయాలు ఎదుట సిబ్బంది జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉపాధ్యాయులు మిఠాయిలను పంచిపెట్టారు.

## ఎంజీఎం స్కూల్లో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** 79వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం ఎంజీఎం స్కూల్ లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. జెండా ఆవిష్కరణ అనంతరం యం జి ఎం డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ మనకు స్వతంత్రం తెచ్చిన ఎందరో మహానుభావులు గురించి ప్రసంగం ద్వారా విద్యార్థులకు తెలియజేస్తూ దేశం పట్ల, ప్రగతి పట్ల, గౌరవంగా క్రమశిక్షణగా ఎలా బాధ్యతాయుతంగా మెలగాలో ఈ సందర్భంగా తెలియజేశారు. విద్యార్థులు స్వతంత్ర సమరయోధులు వేషధారణలో వచ్చి ప్రసంగాలు, డాన్సులు, నాటకాలు ద్వారా ప్రదర్శించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ముందస్తుగా ఎంజీఎం స్కూల్ నందు గోపిక, శ్రీకృష్ణుడు వేషధారణలో వచ్చి ఉట్టి కొట్టి అలరించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం స్కూల్ హెడ్మాస్టర్ ఈ మునిరత్నం నాయుడు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యలో సత్తా చాటిన విద్యార్థులకు బహుమతులు బహుకరణ

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని కాటిపేరు ఉన్నత పాఠశాలలో 2024 25 విద్యా సంవత్సరంలో కాటిపేరి హైస్కూల్లో మొదటి ర్యాంక్ సాధించిన రాహుల్ కు 10000 ,రెండవ ర్యాంకు సాధించిన జానకికి 5000, మూడవ ర్యాంకు సాధించిన దివ్యశ్రీ కి 2000 రూపాయలు, విద్యా సామాగ్రిని దాతలు భాస్కర్నాయుడు, జ్ఞాన శేఖర్ నాయుడు, కుమార్ రెడ్డి ,ఆకాశవాణి ,నారాయణలు



విరాళంగా ఇచ్చారు. ఇదేవిధంగా వెనుక తరగతి పిల్లలందరూ విద్యలో ప్రతిభ కనిపించాలని ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రశాంత్ నాయుడు, గంగాధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను టిటిడి ఘనంగా నిర్వహించింది. గోకులం విశ్రాంతి భవనంలో సాంకేతిక ప్రపంచంలో ఆధ్యాత్మిక విలువలను పెంచాల్సిన బాధ్యత టీటీడీపై ఉంది తిరుమలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి.నూతన సాంకేతిక ప్రపంచంలో ఆధ్యాత్మిక, మానవీయ విలువలను పెంచాల్సిన బాధ్యత టీటీడీలాంటి సంస్థలపై ఉందని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి అన్నారు.గోకులం విశ్రాంతి భవనంలోని క్యాంపు కార్యాలయంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల కోసం నిరంతరాయంగా కష్టపడి పని చేస్తున్న ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఇ సత్య నారాయణ, డిప్యూటీ ఈవోలు వెంకటయ్య, రాజేంద్ర, సోమన్నారాయణ, వీజీవో రామ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పలమనేరు ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా అభివృద్ధి

- ట్రామాకేర్, డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు కృషి
- రోగుల సౌకర్యార్థం లిఫ్ట్ సోలార్ సిస్టమ్ ఏర్పాటు - మెరుగైన సేవాలందించడమే ధ్యేయం
- ఏరియా ఆసుపత్రిలో ఆక్సీజన్ ప్లాంట్ తో పాటు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమర్ ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు

**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు ఏరియా ఆసుపత్రిని అన్ని రకాల సేవలు అందించే జిల్లా ఆసుపత్రిగా (అప్ గ్రేడేషన్) అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి, జిల్లా ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావులు సంయుక్తంగా పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన గార్డెన్, ఆక్సిజన్ ప్లాంట్, టేబుల్స్, చైర్స్ తదితరులను ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి లోని పలు వార్డులను పరిశీలించిన వారు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. మొదట ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి అజెండాలో పొందుపరచిన 11 అంశాలకు ఆమోదం తెలిపారు. ఆసుపత్రికి అవసమైన సోలార్ సిస్టమ్, వైద్య సిబ్బంది కొరత,యూనిఫామ్స్ కొనుగోలు, స్టేషనరీ కొనుగోలు, రికార్డులు భద్రపరచడానికి అవసమైన కంపాక్టర్ తదితరులు కావాల్సి ఉందని ఆసుపత్రి సూపరింటెండెంట్ మమతారాణి వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని రోగుల పట్ల సిబ్బంది మర్యాద పూర్వకంగా నడుచుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చే కేసులు రెఫర్లు చేయకుండా స్థానికంగానే సేవాలందించేలా చూడాలన్నారు. ఓపి సేవలతో పాటు ఎమర్జెన్సీ కేసుల తాకిడి ఎక్కువగా ఉన్న ఈ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం, బ్లడ్ బ్యాంక్, ట్రామా కేర్ సేవలన్నీ అందేలా ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందామని అందుకు అవసమైన ఎస్టిమేషన్ లు త్వరగా రూపొందించాలని సూచించారు. అనంతరం పలువురు సిబ్బందిని వారు అభినందించి అభినందన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణా రెడ్డి, బాలాజీ కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు అర్వీ బాలాజీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్, చంద్రకళ, వైద్యులు శారదా దేవి, సుబ్రహ్మణ్యం, యుగంధర్, మీనాక్షి లతో పాటు కూటమి నేతలుఖాజా, బిఆర్సి కుమార్, గిరి, కుట్టి, శ్రీధర్, మదన్, మా భాష, భాస్కర్ యాదవ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్వదేశీ వస్తువులు వినియోగంతో స్వాతంత్ర్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రతి భారతదేశ పౌరుడు కుల మతాలకతీతంగా స్వదేశీ వస్తువులను వినియోగించి కొనుగోలు దేశాన్ని ముందుకు నడిపించినప్పుడే అసలైన స్వాతంత్రం అని పలువురు వక్తలు ఉద్ఘటించారు. ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్లు 19, 14 సంయుక్త ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం శ్రీదేవి కాంప్లెక్స్ నుండి ఓల్డ్ మున్సిపల్ కార్యాలయం వరకు హార్ ఘర్ తిరంగా శుక్రవారం ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ రీజనల్ ప్రెసిడెంట్స్ తహసునిసా బేగం, ముఖేష్ ప్రారంభించారు. రీజనల్ ప్రెసిడెంట్ తహసునిసా బేగం మాట్లాడుతూ ఆనాడు ఏదైతే స్వాతంత్రం కోసం ఐక్యమత్యంతో కలిసి సాధించుకున్నారో అదే విధంగా నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి దేశ భవిష్యత్తును మార్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్ శ్రీధర్ వితలం, మల్లారపు నాగార్జున, ప్రెసిడెంట్లు లక్ష్మీనారాయణ, కుమార్, ధనుంజయ్, సోమశేఖర్, సర్వీస్ డైరెక్టర్ జయశంకర్, ట్రైనింగ్ డైరెక్టర్ ప్రేమ్, ఇంపాక్ట్ సభ్యులు ఇంపాక్ట్ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రతి పౌరుడు దేశ అభివృద్ధి ఐక్యత శాంతి కోసం కృషి చేయాలి



**కుప్పం,మేజర్‌న్యూస్:** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కుప్పం మండలం - కృష్ణదాసనపల్లి పంచాయతీకి చెందిన వరమనూరు , మటార్లపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర వేడుకలకు అతిథిగా నియోజకవర్గ మొదలియార్ సాధికార సమితి యువత అధ్యక్షులు ఇ.ఆర్.బి. బాలాజీ పాల్గొన్నారు.జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం విద్యార్థులకు 79 వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణ త్యాగం చేసిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి పౌరుడు దేశ అభివృద్ధి ఐక్యత శాంతి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్కూల్ చైర్మన్ -వైస్ చైర్మన్, స్థానిక ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

# శుభారం డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఎన్ సి. సి విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్య అతిధులుగా భక్తవత్సలం, పగడాల రమణ, విజయ శంకర్ , బాలసుబ్రమణ్యం, సత్యనారాయణ గుప్త కార్యక్రమానికి హాజరై విద్యార్థినీ విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం గురించి, స్వాతంత్ర సమరయోధుల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాజశేఖర్ అధ్యాపక బృందం విద్యార్థిని ,విద్యార్థులుపాల్గొన్నారు.




# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎందరో మహానుభావుల త్యాగఫలతమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని శాప్ చైర్మన్ అనిమిని రవినాయడు చెప్పారు. 79 వ శాతంత్ర దినోత్సవ సందర్భంగా శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం క్రీడాకారులు, డీఎస్ఏ అధికారులతో కలిసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ శశిధర్, టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, తెలుగు యువత నాయకులు తోట వాసుదేవ, రంజిత్ నాయుడు, హేమంత్ రాయల్, లోకేష్‌రాయల్, గోపీకృష్ణ పాల్గొన్నారు.


















మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర వచ్చి 78 సంవత్సరాలు గడిచింది. ఎందరో మహానుభావులు ప్రాణత్యాగం వల్ల ఈరోజు మనం 79వ స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాము అని తెలిపారు.

**ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**శాంతిపురం, మేజర్ న్యూస్:** మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు,గ్రామ పంచాయితీలలో, ప్రభుత్వ పాఠశాలలు 79 స్వాతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు.పలు పంచాయతీ కార్యాలయాలకు విద్యుత్ దీపాలతో కార్యాలయాలను అలంకరించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలు మేరకు వేడుకగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామపంచాయతీ కార్యాలయాలలో గ్రామసభలను నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సర్పంచులు పాఠశాల కమిటీ చైర్మన్ లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాలలో సాంస్కృతిక,క్రీడా, వ్యాసరచన పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రదర్శన అందించిన వారికి బహుమతులను అందజేశారు. మండల కార్యాలయ ఆవరణలో జడ్పిటిసి శ్రీనివాసులు జాతీయ జెం డాను ఎగురవేశారు స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో అధికారులు ఎంపీడీవో కుమార్ తాసిల్దార్ శివయ్య ఈవోపీఆర్డి రవినాయక్, అశ్వత్ నారాయణ స్వాతి జయప్ప హరీష్ శివశంకర్ వనిత ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**శ్రీకాళహస్తి పోలీస్ కార్యాలయాలలో**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి డి.ఎస్.పి ఆఫీస్ కార్యాల యంలో డి.ఎస్.పి. కె నరసింహమూర్తి ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణం ఒకటవ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి గోపి ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు. శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొట్టంబేడు బుచ్చినాయుడు కండ్రిగ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిమ్మయ్య ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో:** భారతదేశ 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పగడాల రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సిరాజ్ భాష, కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి, మున్నా రాయల్, సుందరరామిరెడ్డి, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్, యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి కంఠా ఉదయకుమార్, నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పసల కృష్ణయ్య, డాక్టర్స్ వింగ్ ప్రెసిడెంట్ శంకర్, సాగిర బి, ఫజల్,ఆర్కార్డ్ శంకర్,ఆర్కార్డ్ ముత్తు,కోళ్లూరు హరినాయుడు, కంచి గురవయ్య, ఆరిఫ్, వయ్యాల మనోహర్ రెడ్డి, లీలా కుమార్, ఆశా కిరణ్, పెరుమాళ్ చౌదరి, మొగరాల గణేష్, నారాయణ, యుగంధర్ రెడ్డి, టైలర్ శ్రీను,ఆర్ట్ మణి, అప్పిని సుధాకర్, ఆర్కార్డ్ హేమంత్,ఆర్కార్డ్ కార్తీక్, జీవీకే రెడ్డి, జొన్నలగడ్డ రవి, యాకూబ్, సురేష్, శివ పాల్గొన్నారు.

**చైడేపల్లి ప్రభుత్వ కళాశాలలో**

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ జయప్రకాశ్ ఘనంగా నిర్వంచారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర సాధించిన మహనీయుల పోరాటాలను, త్యాగాలను విద్యార్థులకు తెలియజేసి, విద్యార్థులను కూడా బాగా చదువుకొని దేశానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొని జండా వందనం చేసి తమ దేశభక్తిని చాటుకున్నారు.

**మండల వ్యాప్తంగా రెపరెపలాడిన జాతీయ జెండా**

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** మండలంలో జాతీయ జెండా రెపరెపలాడింది. అన్ని ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలు ,కళాశాలలు ,దుకాణాలు, కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరేసి తమ దేశభక్తిని చాటుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో పార్వతి ఎంపీడీవో కార్యాలయంలో మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో లీలా మాధవి, పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్సై నాగేశ్వరరావు ,బోయకొండ గంగమ్మ ఆలయంలో ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం, వెలుగు కార్యాలయం వద్ద ఏపీఎం సుబ్రహ్మణ్యం, తదితర కార్యాలయాలు ప్రైవేటు సంస్థల వద్ద జాతీయ జెండాను ఎగరేశారు. ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు రెడ్డి ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

**ఏర్పేడు తాహసిల్దార్ కార్యాలయంలో**

**ఏర్పేడు, మేజర్ న్యూస్ :** మండలం తహసిల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ అధికారి భార్గవి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు వైభవంగా నిర్వహించారు. కార్యాలయంలో జెండా ఎగురవేసి గౌరవ వందనం చేసిన మండల రెవెన్యూ అధికారి భార్గవి మరియు రెవెన్యూ సిబ్బంది అధికారులు. ఎమ్మార్వో భార్గవి

**తొట్టంబేడులో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు**

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధింత అధికారులు స్వాతంత్ర దినోత్సవం వేడుకలు జరిపారు. తొట్టంబేడు తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ భారతి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది. వీఆర్వోలు. వీఆర్ఏలు పాల్గొన్నారు. తొట్టం బేడు మండల పరిషత్ కార్యాలయంలో మం డల పరిషత్ అభివృద్ధి అధికారి సురేంద్ర నాథ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు. తొట్టంబేడు మండలం పంచాయతీరాజ్ కార్యాలయంలో చెంచు రత్నం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**పెద్దపంజాణిలో 79వ స్వాతంత్ర దినోత్సవం**

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ హనుమంతు, ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో శారదా దేవి, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ధనుంజయ రెడ్డి, ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో డాక్టర్ మురళి, విద్యుత్ సబ్‌స్టేషన్లో ఏఈ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలల్లో కూడా జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ భారతదేశానికి స్వాతంత్రం వచ్చేందుకు కృషిచేసిన స్వాతంత్ర సమరయోధుల త్యాగనిరతిని కొనియాడారు.

## ఆఫీసర్స్ క్లబ్ లో ఘనంగా జెండా వందనం

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్ :** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఆఫీసర్స్ సోషియల్ కల్చరల్ క్లబ్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆఫీసర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్ ఆది కృష్ణయ్య చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే నేడు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రతి ఏటా ఘనంగా జరుపుకుంటున్నామని ఆది కృష్ణయ్య చెప్పారు. ఆఫీసర్స్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కే మోహన మునిసిద్దారెడ్డి మాట్లాడుతూ మహనీయులను స్మరించుకుంటూ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని చెప్పారు. గొప్ప గొప్ప మహానుభావులు పోరాటాలు చేయడం వల్లే నేడు మనమంతా స్వేచ్ఛగా తిరగ గలుగుతున్నామని చెప్పారు. అనంతరం స్వీట్లను పంచిపెట్టారు. అనంతరం ఆఫీస్ క్లబ్ సభ్యులైన సుధాకర్ మునస్వామి ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో విజేతలుగా పతకాలు కైవసం చేసుకున్న సందర్భంగా వారిద్దరికీ ఆఫీసర్స్ క్లబ్ తరఫున బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లతా బాలాజీ, ఎంపీడీవో చంద్రమౌళి, డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నాగరాజు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో భువనేశ్వరి, కత్తిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి భువనేశ్వరి, ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో ఎక్సైజ్ సీఐ శిరీష, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏ డి ఈ నాగరాజు, వ్యవసాయ శాఖ కార్యాల యంలో వ్యవసాయ శాఖ అధికారి హేమలత, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ విజయ్ కుమార్ మనోజ్ కుమార్, జిల్లా విద్యా శిక్షణ సంస్థలు వైస్ ప్రిన్సిపాల్ దామోదర్ రావు, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయులు రెడ్డి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ స్వరూప, ఐటిలో ప్రిన్సిపాల్,రాస్ వృద్ధాశ్రమంలోమండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు , పాఠశాలలో హెచ్.ఎం నాదముని రెడ్డి, కోటేశ్వరరావు, శేఖర్, మోహన్ కుమారి, అధ్యక్షతన పాఠశాల కమిటీ చైర్మన్ త్యాగరాజు,వైస్ చైర్మన్ సంధ్యా రాణి గ్రామ పెద్దలు సోమసుందరం పిళ్ళై,సుధాకర్ లు ముఖ్య అతిథులుగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గానంగా నిర్వహించారు. ఝాన్సీ లక్ష్మీ బాయి,భారత మాత,రాణి రుద్రమ దేవి,విజయ లక్ష్మీ పండిట్,సావిత్రి బాయి పూలే, తెలుగు తల్లి,మంగళ పాండే, బాల గంగాధరతిలక్ ,చంద్రశేఖర్ ఆజాద్,పొట్టి శ్రీరాములు,అంబేద్కర్,జవహర్ లాల్ నెహ్రూ,పింగళి వెంకయ్య,భగత్ సింగ్,మహాత్మా గాంధీ,సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి 50మంది జాతీయ నేతల వేషధారణలతో విద్యార్థులు దేశభక్తిని ప్రదర్శించారు.వందేమాతరం అందామందరం అంటూ విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.వ్యాసరచన, వక్తృత్వ, వేషధారణలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులందించారు .విద్యార్థి దశ నుంచే దేశ భక్తి అలవరచుకోవాలని హెచ్.ఎం నాదముని రెడ్డి మరియు వక్తలు పిలుపునిచ్చారు.కార్యక్రమం లో తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సరస్వతి,మాలతి,సుమతి, ఢిల్లి బాబు,బొజ్జా రాము,వ్యాయామ సంచాలకులు కిషోర్ కుమార్,రాము,రంజిత్ కుమార్ మరియు పేరెంట్స్ కమిటీ చైర్మన్ త్యాగరాజు,వైస్ చైర్మన్ సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## హీరా మదర్సాలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** మండలంలోని తొండవాడ గ్రామ పంచాయతీలో ఉన్న హీరా మదర్సాలో శుక్రవారం ఉదయం 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్సా ప్రిన్సిపాల్ షేక్ ముబారక్ జాతీయ జెండా ను ఆవిష్కరణ చేశారు. అనంతరం జనగణమన జాతీయ గీతాన్ని ఆలపించారు. తర్వాత స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్ర గురించి విద్యార్థినిలు ప్రసంగించారు.



## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** విద్యుత్ షాక్కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ నాగేశ్వరరావు కథనం మేరకు... బోయకొండ పుంగనూరు ప్రధాన రహదారిలో కొలింపల్లి కర్ణంవారి పల్లి మీదుగా జెసిబిని లారీ ద్వారా తరలిస్తుండగా కరణం వారి పల్లి వద్ద విద్యుత్ తీగలు తగలాయి. దీంతో జెసిబి లో ఉన్న సుబ్రహ్మణ్యం రెడ్డి 30 విద్యుత్ షాక్కు గురై కిందికి పడ్డాడు. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. రామసముద్రం మండలం టీ గొల్లపల్లికి చెందిన సుబ్రహ్మణ్యం రెడ్డి విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సీఎంఏ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సీఎంఏ తిరుపతి చాప్టర్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా అంతర్జాతీయ అథ్లెట్ మునీర్ అహ్మద్ షేక్, ముఖ్య అతిథిగా చాప్టర్ చైర్మన్ సీఎంఏ డాక్టర్ అల పార్థసారథి హాజరై జాతీయ పథకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో చాప్టర్ కి సంబంధించిన మేనేజింగ్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే థామస్

**- వచ్చే స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో జీడి నెల్లూరు నియోజకవర్గంలో రెండు పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం**
**: ఎమ్మెల్యే డాక్టర్ థామస్**



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** వచ్చే స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎస్ఆర్ పురం మండలంలో జెండా ఎగర వేసి పరిశ్రమల ద్వారా చదువుకున్న యువతీ యువకులకు ఉపాధి కల్పిస్తాం అని ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ హామీ ఇచ్చారు ఇప్పటికే నియోజకవర్గంలో మూడు పరిశ్రమలకు స్థలాన్ని పరిశ్రమ ప్రతినిధులు పరిశీలించారు పాలిహౌస్, బయోటెక్... క్లాసిక్ టూల్స్ ఈ మూడు పరిశ్రమలో తొందర్లోనే పనులు ప్రారంభం అవుతాయి అని తెలిపారు అమెరికాలో ట్రంప్ మన దేశానికి చెందిన వారిని ఏ విధంగా వేధిస్తున్నాడు అందరికీ తెలుసు మన ప్రధానమంత్రి మోడీ ట్రంప్ బెదిరింపులకు అధరడు బెదరడు ట్రంపు వేధింపులను ఎదురుకోవడానికి మోడీ మన దేశ ప్రజలకు అండగా ఉన్నారని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలిపారు అనంతరం స్వతంత్ర సమరయోధుల సేవలను ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కొనియాడారు అనంతరం విద్యార్థులు వివిధ దేశభక్తి గీతాలు డాన్స్ వేసి అందరిని ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై సుమన్ తాసిల్దార్ లోకనాథ పిల్లై ఎంపీడీవో మురళీమోహన్, ఏపీవో లలిత ఏపిఎమ్ రోజా ఎంఈఓ అరుణాచలం ఎంఈఓ సబర్మతి టిడిపి మండల అధ్యక్షుడు జయశంకర్ నాయుడు మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయుడు రాజశేఖర్ నాయుడు మాజీ సర్పంచ్ కుప్పయ్య సహకార సంఘ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి డైరెక్టర్ నాగరాజు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుమార్, వెంకటాచలం గజేంద్ర గల్లా, మధు, ఢిల్లీ హేమాద్రి యాదవ్ పుల్లూరు బాబు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం కడ కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కాడా) కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కాడా పొలిటికల్ చైర్మన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఆర్డీవో శ్రీనివాసులు, కాడా అడ్వైజరీ కమిటీ సభ్యులు,స్థానిక పార్టీ నాయకులు హాజరయ్యారు.అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణతో ప్రారంభమైంది. ఎన్ సిసి బెటాలియన్ ఘనంగా గౌరవ వందనం ఇవ్వగా, విద్యార్థులు భరతనాట్యం ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా వికాస్ మర్మత్ మాట్లాడుతూ "మన పండుగులలాగే స్వాతంత్ర్య దినోత్సవం కూడా ఒక పండుగల దేశభక్తిని, స్వేచ్ఛా విలువలను అందరం కలసి జరుపుకోవాలి" అన్నారు.డా. శ్రీకాంత్ మాట్లాడుతూ "మన స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకునే రోజు ఇది. ప్రతి పౌరుడూ దేశ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా పనిచేయాలి" అన్నారు. భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం, రెస్కో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఎగరవేసి దేశభక్తిని చాటుకోవడం జరిగింది. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ఎందరో యోధుల ప్రాణత్యాగ ఫలితమే ఈ స్వాతంత్రం. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛను కాపాడుకోవడం మనందరి బాధ్యత. గత వీరుల త్యాగాలను స్మరిస్తూ.. వికసిత్ భారత్ ను నిర్మిద్దాం. మనదేశాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం అని అన్నారు.



**కుప్పం నారాయణ పాఠశాలలో**



**కుప్పం,మేజర్‌న్యూస్:** పట్టణంలోని పై బాటలో ఉన్న నారాయణ పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల డీజీఎం కొండలరావు, చిత్తూరు జిల్లా నారాయణ పాఠశాల ఏజీఎం ఫణికుమార్, ఆర్ఐ ప్రసాద్ కో- ఆర్డినేటర్ మునిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజేంద్ర, గుడుపల్లి సేటు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ స్వాతంత్ర్య పోరాట యోధులను గురించి,వారి కృషి గురించి ప్రసంగించారు. అదేవిధంగా నేటి బాలులే రేపటి పౌరులని భారతదేశ అభివృద్ధిలో ముఖ్యపాత్రలు కావాలని విద్యార్థులకు ఆశీర్వాదాలు ఇచ్చారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి జాతీయ పతాక ర్యాలీని నిర్వహించారు. ఈ వేడుకలలో కాలేజ్ ఏజీఎం బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్, ఏవో నరేష్, ఏడి ప్రదీప్ కుమార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**రాజ్యాంగ విలువలను పరిరక్షించుకోవడం మన ప్రధాన బాధ్యత**



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిధిలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల అడవి బూదుగూరు హరిజనవాడ యందు 79 వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ జగదీష్ జాతీయ పతాకం ఆవిష్కరించారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని తిరుపతి అంబేద్కర్ భవన్ కమిటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘం, దళిత లీడర్లు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో గల భారతరత్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భవన్ చైర్మెన్ డా.పి.పరమశివన్ మాట్లాడుతూ మన భారత దేశం 200 సం? బ్రిటీష్ పాలనలో ఉన్నదని, ఎందరో ప్రాణ త్యాగ ఫలితాలతో 1947 ఆగష్టు 15న స్వాతంత్రం వచ్చిందని, ఈ అఖండ భారత దేశానికి పటిష్టమైన గొప్ప రాజ్యాంగాన్ని అంబేద్కర్ అందించారని చెప్పారు. కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ కమిటీ సభ్యులు కె.మురళి, కృష్ణయ్య, డా.ఇ.గోపి, మోగిలప్ప, కె.రాధాకృష్ణ, పి.గిరి, రాజేంద్ర టిటిడి (రిటైర్డ్), రామ్మూర్తి, చరణ్, యస్.సి./యస్.టి వెల్‌ఫేర్ అసోసియేషన్, టిటిడి, ప్రెసిడెంట్ డా.యం.ప్రసాద్‌రావు, లీడర్ నాగార్జున, కుమారస్వామి (బిఎస్‌పి), భానుప్రకాష్, పి.సదాశివం, మధు (టిటిడి), ఓ.చంద్రశేఖర్ (పోలీసు), తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి

**ఓజిలి, మేజర్‌న్యూస్:** క్రీడలతోనే శారీరకంగా మానసికంగా ఉల్లాసం కలుగుతుందని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని వ్యాయామ ఉపాధ్యాయులు (పిడి) హరిబాబు అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఓజిలి లోని హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు శారద అధ్యక్షతన పిడి ఆధ్వర్యంలో పాఠశాలలో స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని జరిపిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శారద, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రవి,తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, ప్రధానోపాధ్యాయులు శారద, విద్య కమిటీ చైర్మన్ అనిత, వైస్ చైర్మన్ జాన్సన్ కుమార్, రిటైర్డ్ ఉపాధ్యాయులు సంపత్ కుమార్, ప్రభావతి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## 200 మంది మహిళలకు పసుపు, కుంకుమ, చీరల పంపిణీ

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్ :** శ్రావణమాసం నేపథ్యంలో మూడవ శుక్రవారం రెండవ క్లస్టర్ ఇంచార్జ్, టిడిపి రాష్ట్ర నేత జేబీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 200 మంది మహిళలకు పసుపు, కుంకుమ, పట్టు చీరలను పంపిణీ చేశారు. ఈ చీరల పంపిణీ కార్యక్రమానికి శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. జేబీ శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రావణమాసం ను పురస్కరించుకొని ప్రతి ఏటా మహిళలకు తన వంతుగా పసుపు, కుంకుమ, పట్టు చీరలు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి నైనార్ మహేష్ యాదవ్, రఘురాం, రామమూర్తి, ఉమాపతి,జగదీష్, రాజేష్,ఊర్మిల, జాహ్నవి స్రవంతి, ముని యాదవ్, మునిస్వామి యాదవ్ పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం మల్టీ పర్పస్ హాల్ నందు వేడుకగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి విసి ఉమ, రిజిస్ట్రర్ ఎన్ రజిని ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందన స్వీకరించారు. విసి ఉమ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల పోరాట త్యాగఫలమే స్వాతంత్ర్యమని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం నూతనంగా నిర్మించిన మల్టీపర్పస్ హాలులో టైక్వాండో, యోగ ప్రదర్శనను తిలకించారు. పీఎం ఉష నిధులతో కొనుగోలు చేసిన ఏర్పాటుచేసిన జిమ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సి.వాణి, ప్రొఫెసర్ సుధ, డాక్టర్ గంగాభవాని, సరోజిని, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఎస్వీజేసీలో....** శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ సి.ప్రకాష్ బాబు హాజరై జాతీయ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఎందరెందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాఫలమే ఈ స్వాతంత్ర్య దినోత్సవమని, విద్యార్థులు నైపున్యాభివృద్ధి సాదించి దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినపుడే వారికి ఘన మైన నివాళి అర్పించినట్లవు తుందని



తెలిపారు. ఈ కార్యక్ర మంలో అధ్యాపకులు పి.ప్రియవర్ధన బాబు, వై.గంగాధర్‌రావు, డా.సి.ఎల్.చెన్నారెడ్డి, డా.వెంకటరమణమ్మ, డా.పి.ప్రసాద్, డా.సి.వాసుదేవులునాయుడు, డిప్యూటీ వార్డెన్ సోమశేఖర్, ఎన్.సి.సి. సిటిఓఈ లోకేష్ రెడ్డి, ఎన్‌సిసి క్యాడేట్స్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**వేద విశ్వవిద్యాలయంలో....** శ్రీవెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు విసి ఆచార్యరాణి సదా శివమూర్తి అధ్యక్షతన ఘనంగా జరుపు కున్నారు. బీసీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. రిజిస్ట్రర్ పీ భాస్కరుడు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా జరుపు కునే పండగే స్వాతంత్ర దినోత్సవం వేడుకలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఓ తారక రామశర్మ, అకాడమిక్ డీన్ గోలీ సుబ్రహ్మణ్యం, సంచాలకులు డా.పి.నీలకంఠం, డా.వి.గణేష్ బట్ట్ పాల్గొన్నారు.



## మంత్రి చేతుల మీదుగా
# చంద్రశేఖర్‌కు ఉత్తమ సేవ అవార్డు

### వైద్యారోగ్యశాఖలో విశిష్ట సేవలకు ప్రశంసా పత్రం ప్రధానం

**చిత్తూరు బ్యూరో మేజర్‌న్యూస్:**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్‌గా ఉత్తమ సేవలు అందించిన జాన్సన్ చంద్రశేఖర్‌కు ప్రభుత్వం ఉత్తమ సేవా పురస్కార అవార్డును అందించింది. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని పోలీస్ మైదానంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా చంద్రశేఖర్ ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో గుడిపాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ మండల పరిధిలోని ప్రజలకు అందించిన విశిష్ట సేవలను గుర్తించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికార యంత్రాంగం చంద్రశేఖర్‌ను ఉత్తమ సిబ్బందిగా ఎంపిక చేయడం జరిగింది. ఈ మేరకు మంత్రి సత్య కుమార్ యాదవ్, కలెక్టర్ సుమిత్ కుమార్ చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. చంద్రశేఖర్‌కు ఉత్తమ సేవ అవార్డు రావడంతో మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్



తోపాటు కార్యాలయ సిబ్బంది, ప్రజలు ఆయనకు అభినందనలు తెలియజేశారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ తనకు ప్రశంసా పత్రం రావడానికి సహకరించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి, అడిషనల్ డీఎంహెచ్ఓ వెంకటప్రసాద్. మండల వైద్యాధికారితోపాటు ఉన్నత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు వచ్చిన ఈ అవార్డు తనలో మరింత ఉత్సాహాన్ని అందించిందని ఇప్పుడు చేస్తున్న విధులు కన్నా రెట్టింపు ఉత్సాహంతో తన వంతు ప్రజలకు సేవలు అందిస్తానన్నారు. మంత్రి సత్యకుమార్‌యాదవ్, కలెక్టర్ సుమిత్‌కుమార్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన సూపర్ 6 పథకాల్లో ఒకటైన స్త్రీశక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని తిరుపతి జిల్లాలో తిరుపతి ఆర్టీసీ బస్టాండ్‌లో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శుక్రవారం సాయంకాలం ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయడం మహిళలకు ఒకవరం లాంటిదని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎమ్మెల్సీ బి.కళ్యాణ్ చక్రవర్తి, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తుడ చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, రజక కార్పొరేషన్ చైర్మన్ కె.చంద్ర, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నర్సింహయాదవ్, పరిశ్రమలు, మౌలిక వనరుల కల్పన డైరెక్టర్ డాక్టర్ స్రవంతి,ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారి, మునిసిపల్ కమిషనర్ మౌర్య, డిప్యూటీ మేయర్ ముని కృష్ణయ్య, కార్పొరేటర్లు పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.







# టీటీడీ పరిపాలనా భవనంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

ఒకటై.. తదితర దేశభక్తి, ఆధ్యాత్మిక గీతాలకు చక్కటి నృత్యం ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి శ్రీపద్మావతి డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు డా.వి.కృష్ణవేణి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. భారత స్వాతంత్ర్య వేడుకల్లో టీటీడీ కళాశాలల ఎన్‌సిసి విద్యార్థిని విద్యార్థులు అశ్వాలతో ప్రదర్శించిన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. లెఫ్టినెంట్ కల్నాల్ అనుప్ ఆధ్వర్యంలో గుడ్‌లక్, రోమన్ ఫ్లేమ్, గగన్, ఫైటర్, రాణి ఝాన్సీ, బ్లోరి అనే పేర్లు గల అశ్వాలతో ఎన్‌సిసి క్యాడెట్లు పలు విన్యాసాలు చేశారు. మొదటగా జాతీయ జెండా, ఎన్‌సిసి జెండా, టిటిడి జెండాలను ప్రదర్శించారు. అదేవిధంగా, టెంట్ పెగ్గింగ్, షో జంపింగ్ తదితర విన్యాసాలు చేశారు. క్యాడెట్లు అశ్వాలపై పరేడ్ మైదానంలో చుట్టూ తిరుగుతూ చేసిన ఈ విన్యాసాలు అలరించాయి.

**ప్రత్యేక ఆకర్షణగా టీటీడీ జాగిలాల ప్రదర్శన...** టీటీడీ నిఘా భద్రత విభాగం ఆధ్వర్యంలో జాగిలాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డాగ్ స్క్వాడ్ ఇన్‌చార్జి శ్రీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విరాట్, రాణి, షైని, ఇందు, వర్ష, బ్యూటీ అనే జాగిలాలు పాల్గొన్నాయి. ఇందులో జాగిలం బొకే అందించడం, గ్రూప్ డ్రిల్, పేలుడు పదార్థాలను, మాదకద్రవ్యాలను గుర్తించడం, సైలెంట్ డ్రిల్, ఫైర్ జంప్, వస్తువులను జాగ్రత్తగా కాపాడడం, పారిపోతున్న సంఘ విద్రోహులను గుర్తించి నిలువరించడం తదితర ప్రదర్శనలను జాగిలాలు ఇచ్చాయి.

**అగ్నిమాపక సిబ్బంది విన్యాసాలు....** అగ్నిమాపక సిబ్బంది తమ విన్యాసాలతో ప్రమాదాలు సంభ వించినప్పుడు ఎలాఅప్రమత్తంగా ఉండాలి వివరించారు. ఇందులో సాలిడ్, లిక్విడ్, గ్యాస్ నుండి వచ్చే ఫైర్‌ను ఎలా అదుపు చేయాలి, ఇంటిలో వంట చేస్తున్నప్పుడు సిలిండర్‌పై మంటలు వ్యాపిస్తే ఎలా అదుపు చేయాలనే అంశాలను తమ విన్యాసాలతో అవగాహన కల్పించారు.













# ప్రజాస్వామ్య దేశాన్ని కాపాడుకునే బాధ్యత విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలి

**- నియోజకవర్గ మైనార్టీ విభాగ అధ్యక్షులు జాకీర్ అహ్మద్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్య దేశాన్ని కాపాడుకునే బాధ్యత విద్యార్థి దశ నుండే విద్యార్థులు అలవర్చుకోవాలని నియోజకవర్గ మైనార్టీ విభాగ అధ్యక్షులు జాకీర్ అహ్మద్ పేర్కొన్నారు. కుప్పం పట్టణంలోని జడ్పీ హై ఉర్దూ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుప్పం నియోజకవర్గ మైనార్టీ విభాగ అధ్యక్షులు జాకీర్ అహ్మద్ విచ్చేశారు. పాఠశాల చైర్మన్ అల్లా బగష్, వైస్ చైర్మన్ రియాజ్ అస్మత్, కో ఆప్షన్ మెంబర్లు ఖాసీం, జాలు, సమీర్, మైనార్టీ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు అన్సర్ భాష, ఫైరోజ్ హాజరు కావడం జరిగింది. వ్యాసరచన పోటీలలో గెలపొందిన ఆర్ఫియా, సఫీనా, రియాజ్ లకు బహుమతులు, సర్టిఫికెట్ లు జాకీర్, అల్లా బగష్ ల ద్వారా అందించారు. పూర్వ విద్యార్థులు సద్దాం, ఇమ్రాన్ లు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సామగ్రిని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలందించిన విద్యుత్ శాఖ అధికారులు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం కార్వేటి నగర్ సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ శాఖ చిత్తూరు సర్కిల్ ఆఫీస్ నందు 79 వ ఇండిపెండెన్స్ డే సందర్బంగా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఇస్మాయిల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ ఏ ఏ ఓ నాగేంద్రబాబు సమక్షంలో ఉత్తమ ప్రశంసా పత్రం అందుకుంటున్న కార్వేటినగరం ఏడీఈ చంద్రబాబు, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, జెలమ్ దినేష్ సాగర్, టెక్నికల్ అసిస్టెంట్ సుమంత్ ఉత్తమ అవార్డులు అందుకున్నారు.

# శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ ఆలయ మహా కుంభాభిషేకం



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం మండలం అమ్మపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న కృష్ణాపురం గ్రామం లో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ ఆలయంలో మహా కుంభాభిషేక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు స్వామి వారికి యజ్ఞాది కృతువులతో విశేష పూజలు నిర్వహించి స్వామివారి దర్శనం స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులు గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో స్వామివారికి మూడు రోజులపాటు విశేష పూజలు నిర్వహిస్తామని, స్వామివారి ఆశీస్సులు అందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చుట్టుపక్కల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలల్లో తలపా దామోదరం రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులతో కలిసి కాంగ్రెస్ నేత తలపో దామోదర్ రెడ్డి త్రివర్ణ పథకాన్ని ఎగురవేసి వేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, ఆంటోని, నాగరాజు, పురుషోత్తం, శంకర్, అరుణ్, వినాయక, అంబరీష్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహ విద్యాసంస్థల్లో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో ఉన్న లక్ష్మి నరసింహ విద్యాసంస్థల్లో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ముఖ్యఅతిథిగా ఫారెస్ట్ రేంజ్ వెంకటసుబ్బయ్య హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యాసంస్థలు కార్యక్రమం నిర్వహించారు. ఎస్ ఎల్ ఎన్ కళాశాల డైరెక్టర్లు ఏ దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర అనేది భారతదేశంలో చాలా గర్వించగల విజయం. ఈ విజయానికి మనం దేశం మొత్తం ఈ 79వ స్వతంత్ర దినోత్సవం రోజు జరుపుకున్నందుకు చాలా గర్విస్తున్నాము. అని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు పురుషోత్తం, వెంకటేష్ , దిలీప్ కుమార్ ,ధనుంజయ రెడ్డి ,కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్, హెచ్ఎం లత ప్రైమరీ స్కూల్ హెచ్ఎం హేమలత ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




# దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసింది కాంగ్రెస్ పార్టీ

**- అధికారం కోసం అడ్డదారులు తొక్కుతున్నది బిజెపి**
**- తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ధ్వజం**
**- రుయా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నేతలు**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** భారతదేశాన్ని బ్రిటీష్ పాలన నుంచి విముక్తి కలిగించడానికి ప్రాణ త్యాగాలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ సొంతమని, అయితే అధికారంలోకి రావడానికి బిజెపి అడ్డమైన దారులు తొక్కుతోందని దీనిని దేశ ప్రజలు క్షమించరని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు అన్నారు. 79వ దేశ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో రుయా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ విభాగంలోని రోగులకు పండ్లు, బ్రెడ్డు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం నేటి అభివృద్ధికి తానే కారణమని ప్రధాని మోడీ చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. దేశ స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ వంటి ఎందరో త్యాగధనులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ఉద్యమాలు చేశారని చెప్పారు. ఇందులో భాగంగానే దేశ ప్రధానిగా జవహర్లాల్ నెహ్రూ ఆ తర్వాత ఇందిరాగాంధీ ఆమె తనయుడు రాజీవ్ గాంధీలు అధికారంలోకి వచ్చి అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలతో దేశ పురోగతికి బాటలు వేశారని చెప్పారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో పురోగతికి, దారిద్యం, పేదరికం, నిరుద్యోగం నిర్మూలనకు, పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులకు వారు వేసిన పునాదులే నేడు ప్రపంచంలో భారత దేశ అత్యున్నత స్థితికి కారణమని వివరించారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ఇప్పటివరకు ఏం చేసిందో చెప్పాలన్నారు. ఈసీని మేనేజ్ చేస్తూ దొంగ ఓట్లతో నిరంతరం అధికారంలో ఉండటానికి అడ్డదారులు తొక్కుతోందని మండిపడ్డారు. అయినప్పటికీ తమ వల్లే దేశం అభివృద్ధి బాటలో పయనిస్తుందని మోడీ చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రజల ఓట్లు దొంగలించిన మోడీ ప్రభుత్వం పై కాంగ్రెస్ యువనేత రాజీవ్ గాంధీ చేస్తున్న పోరాటం సంచలన మార్పులకు దారి తీస్తుందని ఆయన చెప్పారు. ఈసందర్భంగా ఆయన ప్రజలకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకం 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసీసీ బీసీ సెల్ కన్వీనర్ కంభంపాటి మురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్తూరు శివశంకర్లు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు దేశంలో ప్రజలు నేడు బిజెపి పాలనలో పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తిస్తున్నారని పర్యవసానంగా త్వరలో మోడీ గద్దె దిగడం ఖాయమన్నారు. దేశం కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేసిన కాంగ్రెస్ పార్టీ సేవలను ప్రజలు గుర్తుకు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సుప్రజా, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు స్వరూప్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పార్థసారథి, ప్రధాన కార్యదర్శులు మండల్ శివకుమార్, కృష్ణమూర్తి, బీసీ సెల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఐరాల గోపి గౌడ్, కేకేసి జిల్లా అధ్యక్షుడు దాసరి చిరంజీవి, మైనారిటీ విభాగం తిరుపతి నగర అధ్యక్షుడు సలాముల్లా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రోత్సాహకాలు బహూకరణ



**చౌడపల్లి రూరల్, మేజర్ న్యూస్:** విద్యలో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న విద్యార్థులకు మండలానికి చెందిన సుజేన్ ఆధ్వర్యంలో ప్రతిభగల విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు నలుగురికి రూ 20వేలు అదేవిధంగా చారాల ఉన్నత పాఠశాలలో ముగ్గురికి రూ 10వేలు చొప్పున ఆయన మిత్రబృందం అందించింది. ఈ కార్యక్రమంలో సుజేన్ రాజు మిత్రబృందం ప్రభాకర్, పరమేష్, హేమంత్ పృధ్విరాజ్, అమర్నాథ్ పాల్గొన్నారు.

## నాయుని చంద్రశేఖర్ మూర్తికి ఉత్తమ ప్రశంస అవార్డు



చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్: చౌడేపల్లికు చెందిన విజయ వాణి సంస్థల అధినేత నాయిని చంద్రశేఖర్ మూర్తికి ఉత్తమ ప్రశంస అవార్డుతో పాటు జ్ఞాపికను అందజేశారు. వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో ఆయన ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం చిత్తూరులో కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో పాటు జ్ఞాపికను అందుకున్నారు. సమాజ సేవలో ఆయన చేస్తున్న కృషిని పలువురు కొనియాడారు.

# ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపుతో కూడిన అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవాన్ని నగరిలో ఘనంగా జరుపుకున్న ఆటో కార్మికులు



**నగరి, మేజర్‌న్యూస్:** భారతదేశ 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా పట్టణ గ్రామాల వారిగా ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది అందులో భాగంగా నగరిలో ఉన్న సిపిఐ కార్యాలయం నందు, ఆటో స్టాండ్ ఆటో కార్మికులు కేక్ కట్ చేసి స్వాతంత్ర దినోత్సవాన్ని స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహానుభావులను జ్ఞాపకం చేసుకొని వారి ఆశయాలకు అనుగుణంగా ముందు పోవాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోదండయ్య పిలుపునిచ్చారు. నగరి ఆటో స్టాండ్ నందు ఆటో కార్మికులందరూ ఆటో యూనియన్ నాయకులు రవి ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆటో సంఘం నాయకులు రవి గోపాల్, యేసు లాజర్ సాల్మన్ రాజశేఖర్ మనీ అజయ్ శేఖరు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# పరమహంస యోగానంద విద్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలో ఎంత ఉత్సాహంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరపడం జరి గింది. ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థినీ విద్యార్థులు విద్యాలయ ఆవరణంలో కవాతును నిర్వహించి జండా వందనం చేశారు. అతిధి మాట్లాడుతూ విద్యార్థులందరూ సత్ప్రవర్తనను కలిగి ఉండి,దేశాన్ని అగ్రస్థానంలో నడిపించడానికి కృషి చేయాలని,దేశం కోసం పోరాడిన నాయకుల్ని నిత్యం స్మరిస్తూ, వారి అడుగుజాడల్లో నడవాలని, విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు,కావున అనేక రంగాల ద్వారా మన భారతదేశాన్ని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకువెళ్లాలి ప్రపంచ దేశాలలో మన దేశాన్ని అగ్రస్థానంలో నిలపాలని విద్యార్థులకు తెలియజేశారు. ఆ తర్వాత విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా స్వాతంత్రోద్యమ నాయకుల వేషధారణలతో మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, చత్రపతి శివాజి, అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి మన అందరినీ అలరించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, విద్యాలయ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## వాగ్దేవి నర్సింగ్ కాలేజీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** తిరుపతి సమీపంలోని మల్లంగుంటలో ఉన్న వాగ్దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయపతాకావిష్కరణ అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కూనపల్లె లావణ్య కుమారి మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల త్యాగాల ఫలితంగా నేడు మనం స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోగలుగుతున్నామని అన్నారు. నేటి సమాజంలోని విద్యార్థులందరూ మహనీయుల అడుగుజాడల్లో నడుచుకుంటూ వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు,జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో తోట భార్గవి, నిరంజని, కీర్తి, పవిత్ర, వనిత, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పులి రామచంద్రయ్య జన్మదిన వేడుకలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం యువత అధ్యక్షులు పులి రామచంద్ర పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా పులి రామచంద్ర పుట్టినరోజు వేడుకలు దేవాంగ యూత్ సభ్యులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి భాస్కరపేటలో అభిమానులు మధ్య భారీ కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అప్పిని సుధ, బండారు రవి, బండారు సాయిబాబా, కటికల రమేష్, మారి ఈశ్వరయ్య, యుగంధర్ రెడ్డి, పులి మోహన్రావు,పులి నాగార్జున,పులి రమేష్, పులి హేమ సుందర్, పులి రాజా, బత్తిని ఈశ్వరయ్య, జగదీష్ బొమ్మన సురేంద్ర, జక్కల సాంబయ్య, గుంటూరు, తిరువల్లూరు పేనేటి సుబ్రహ్మణ్యం, చల్లా చంద్రశేఖర్, చల్ల పరందాము, సజ్జ భాస్కర్,ఏరాసి కుప్పయ్య, గోల్కొండ సుబ్రమణ్యం, కావటం ఈశ్వరయ్య, భాస్కర్ పేట యూత్ పాల్గొన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యుడు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కుమ్మరనత్తం పంచాయితీ, బాల గురవయ్య పల్లి కి చెందిన జనసైనికుడు జ్ఞానేంద్ర గృహప్రవేశ కార్యక్రమంలో శుక్రవారం జనసేన పార్టీ చిత్తూరు జిల్లా పోగ్రామ్స్ కమిటీ సభ్యులు చైతన్య రాయల్ పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో మండల ఉపాధ్యక్షుడు సుబ్రహ్మ ణ్యం, సీనియర్ నాయకులు పాముల హరి, మనోహర్‌రెడ్డి, రమణ పాల్గొన్నారు.



## పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం గాదంకి పంచాయతీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ప్రియ, మోక్షిత వీరికి జన్మదిన సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్లేట్స్,గ్లాసులు, వాటిని ఉంచడానికి స్టాండ్ బహుకరించిన ప్రియా తల్లిదండ్రులు అర్జున్, అంకమ్మ, కృష్ణన్ శోకమ్మ పిల్లలు ఉంచుకొనడానికి రెండును బహుకరించడం జరిగింది ఈ ప్రధానోపాధ్యాయురాలు రూప ఎస్ఎంసి కమిటీ చైర్మన్ మరియు ఎస్ఎంసి సభ్యులు అభినందనలు తెలియజేశారు.



# ఎందరో త్యాగధనుల ఫలితమే నేటి మన స్వాతంత్ర్యానికి కారణం

**-మల్ల కుప్పం శేఖర్**

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఎందరో మహనీయుల కృషి, త్యాగదనుల ఫలితమే నేటి మన స్వాతంత్రానికి కారణమని బాలాజీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు మల్లకుప్పం శేఖర్ అన్నారు.శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని యూనియన్ కార్యాలయం నందు ఆయన జెండా ఎగురవేసి జోహార్లు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం అలాగే కార్మికుల హక్కుల సాధించడానికి కేంద్ర ప్రభుత్వం,దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో విధాలుగా కార్మికులకు అవకాశం కల్పిస్తున్నారు. ప్రపంచ దేశాలు మన వైపు చూసేలా మోడీ చేస్తున్నటువంటి ప్రయత్నం ఆనందించదగ్గ విషయం అన్నారు. కార్మికులకు మంచి చేయాలన్న ఉద్దేశంతో ప్రధాని మోడీ ఆయుష్మాన్ భారత్ అనే ఆరోగ్యశ్రీ కార్డు కింద కార్మికులకు ఐదు లక్షల రూపాయల ఆరోగ్య బీమా ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. అదేవిధంగా స్కిల్ డెవలప్మెంట్ కింద పనిచేసి శిక్షణ పొందిన అనంతరం వారికి సబ్సిడీ లోన్లు ఇచ్చి వారు ఏవైతే వృత్తులు చేస్తున్నారో దానికి సంబంధించి విశ్వకర్మ యోజన నీ పేరు పెట్టడం జరిగింది.తద్వారా కార్మికులందరూ సబ్సిడీ లోన్లు



పొందుతున్నారని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణిస్తే దానికి పోస్ట్ ఆఫీస్ ద్వారా సంవత్సరానికి 750 రూపాయలు కడితే తమ జరిగిన ప్రమాదం గుర్తించి 15 లక్షల రూపాయలు వారి కుటుంబానికి వచ్చేలా ఏర్పాటు చేశారన్నారు. వారి కుటుంబంలో ఆడబిడ్డకు పెళ్లి కోసం లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు.60 ఏళ్లు నిండిన వ్యక్తులకు 3000 నుంచి 4000 వరకు పెన్షన్ ఇస్తారన్నారు.కావున కేంద్ర ప్రభుత్వం అందజేసే పథకాలు అన్నిటిని ఏ కార్మికుడు వదులుకోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు చిరంజీవి,విజయ్ కుమార్,దీనదయాల్ నాయుడు, జనరల్ సెక్రెటరీ అల్లాబక్ష,రమణ, హరికుమార్,అనిల్ కుమార్ రెడ్డి, లక్ష్మీనారాయణ,మురళి, వెంకటరమణ,రాము, కృష్ణమూర్తి,మణి,రవి తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి పరిచయ వేదికను విజయవంతం చేయండి

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** రాయల్ బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం,బిఎంఎస్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల సుబ్రహ్మణ్యం,సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ ఆదివారం రోజున స్థానిక గాంధీ రోడ్డు ఏజీకే బిల్డింగ్ లో జరగనున్న పద్మావతి పరిచయ వేదికను విజయవంతం చేయాలని అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సుబ్రహ్మణ్యం మాట్లాడారు.భారతీయ మజ్దూర్ సంగ్ జిల్లా అధ్యక్షులు ఆకుల సుబ్రహ్మణ్యం సతీష్ కుమార్ ఏ జీకే బిల్డింగ్ లో పద్మావతి పరిచయ వేదిక జరుగుతుందని అన్నారు.నివేదికలో బలిజ పాలానికి చెందిన అమ్మాయిలు అబ్బాయిలు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలు విచ్చేసి వారి పెండ్లి కుమార్తె పెళ్లి కుమారుడకు తగిన సంబంధాలను చూసుకొని పెళ్లి సంబంధాలను కుదుర్చుకోవచ్చున్నన్నారు.తిరుపతి జిల్లా వాసులే కాకుండా రాష్ట్ర నలుమూలల నుంచి ఎవరైనా బలిజ సోదరులు సోదరీమణులు పాల్గొనవచ్చునని చెప్పారు. ఇందుకోసం పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తె పోస్ట్ కార్డు సైజు ఫోటోలు, బయోడేటాలతో వారి తల్లిదండ్రులు వెంట తీసుకొని రావాలన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే ఈ పరిచయ వేదికకు బలిజ కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం బలిజ నేతలు గుట్ట నాగరాజు రాయల్,సుబ్బారామయ్య ఏవి ప్రతాప్ సాయి ప్రకాష్ కొండలరావు మనోజ్ దిలీప్ తదితరులు రాయలు బలిజ సంక్షేమ సంఘం చేస్తున్న కృషిని అభినందించడంతోపాటు వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను తెలియజేశారు.మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 8712233082 ను సంప్రదించాలన్నారు.



## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని బిఎంఎస్ క్లబ్ లో శుక్రవారంఏర్పాటు చేసిన ఉమ్మడి చిత్తూరుజిల్లాస్థాయి వాల్మీకి సంఘ నాయకుల సమావేశంలో ఆ సంఘ నాయకులు విశ్రాంత డి .ఎస్. పి సుకుమార్ బాబు ,కుప్పం సురేష్ , అద్దాల నాగరాజు, న్యాయవాది ఎల్. భాస్కర్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, మాడి శంకరప్ప, వి కోట జయ చంద్ర, రెంటకుంట్ల నరసింహులు, బొమ్మనపల్లి మునిస్వామి, కొలిమి శ్రీనివాసులు, టైలర్ శ్రీనివాసులు, పెద్ద పంజాని గంగప్ప, ఏ. కొత్తకోట చిన్న, కే. రెడ్డప్ప, సోమల శంకరప్ప, శ్రీనివాసులు, వెంకటస్వామి, వెంకటేష్ నేటిగుట్లపల్లి శ్రీనివాసులు, ఈడిగపల్లి నరేష్, బ్యాంకు రాజశేఖర్, రిటైర్డ్ టీచర్ రెడ్డప్పలు మాట్లాడుతూ గతంలోరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అసెంబ్లీలో వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని తీర్మానం చేసి కేంద్రానికి సిఫార్సు చేయడం జరిగిందని అయితే ఇప్పటివరకు కార్యరూపం దాల్చకపోవడంతో రాష్ట్రంలోని వాల్మీకులు ఆందోళన చెందుతున్నారని వాపోయారు. ప్రస్తుతకేంద్రంలో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆర్థిక, సాంఘిక, సామాజిక, విద్యాపరంగా వెనుకబడిన వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.



## తెలుగుదేశం నేత ఎం సుబ్బయ్యకు ఘన సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి తెలుగు గంగ గిరిజన గురుకుల పాఠశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య జాతీయ పతాకం ఎగురవేసిన సందర్భంగా గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లలితమ్మ, రవీంద్ర, టీచర్లు స్వాగతం పలికి సత్కరించడం జరిగింది.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

**యాదమరి, మేజర్ న్యూస్** కె.గొల్లపల్లె హైస్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా పాఠశాల కమిటీ ,ఉపాధ్యాయులు,విద్యార్థులు నిర్వహించారు. పాఠశాల వైస్ చైర్మన్ అమని,హెచ్.యం./ప్రిన్సిపాల్ ఎ.పి.లలిత,కమిటీ సభ్యులు వెంకటేష్, పురుషోత్తం, ధనంజయ, సర్పంచ్ రాధమ్మ, ఉపాధ్యాయ సంఘ నాయకులు కనకాచారి,మదన్ మోహన్ రెడ్డి, మధు సూదన్ తదితరులు పాల్గొన్నారు.గత మార్చి పదవ తరగతి పరీక్షల్లో 500 మార్కులు పై వచ్చిన 7గురి విద్యార్థులకు ప్రిన్సిపాల్ లలిత 10వేల రూపాయలు నగదు బహుమతులు ఇచ్చారు. అలాగే మండలంలోని వరిగపల్లె , వరదరాజులపల్లె, పెరుమాళ్ల పెంట, కోడి గుట్ట, పుల్లయ్యగారిపల్లె కోటాల, యాదమరి ,ఇంకా అన్ని పాఠశాలలోపండుగ వాతవరణంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు నిర్వహించి,సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించే విధంగా చేయడం జరిగింది.



## వైసిపి కౌన్సిలర్ నాగరాజు జన్మదిన వేడుకలు



పలమనేరు, మేజర్ న్యూస్: పలమనేరు మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్, ఏపీ వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శి కెఎం నాగరాజు జన్మదిన వేడుకలను పలమనేరు పాతపేటలోని కనకదుర్గాదేవి ఆలయం వద్ద శుక్రవారం ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు వైఎస్ఆర్సిపి టౌన్ కన్వీనర్ హేమంత్ కుమార్ రెడ్డి, మాజీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, హాజరైనారు. వారి అందరి సమక్షంలో భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం కౌన్సిలర్ నాగరాజుకు పలువురు వైసీపీ నాయకులు పూలమాలలో వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ పిఎ జగదీష్, టౌన్ ఎస్టి సెల్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్, పుష్ప, అస్లాం భాష, నిస్సార్, వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు బజార్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** తిరుపతి రాయలచెరువు రోడ్డు లోని రైతు బజార్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఎస్టేట్ అధికారి అనిల్ కుమార్ నేతృత్వంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎస్టేట్ అధికారి అనిల్ కుమార్ ఎగురవేశారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా నేడు మనం స్వాతంత్ర ఫలాలను అనుభవిస్తున్నామని ఆయన వివరించారు. అనంతరం రైతులకు, దుకాణ యజమానులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సభ్యులు సుబ్రమణ్యం రెడ్డి, రామచంద్ర, దినేష్, వాసు, మాధవ్, ధర్మక్క రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## తడలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**తడ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్, తాసిల్దార్ కార్యాలయం,ఎంపీడీవో కార్యాలయం,విద్యాశాఖ కార్యాలయం,ఐకెపి కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాల,ఆదర్శ పాఠశాల,పలు ప్రభుత్వ పాఠశాలలో, కార్యాలయాల్లో మరియు ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు,ఈ సందర్భంగా ముందుగా తడ పోలీస్ స్టేషన్ నందు ఎస్ ఐ కే కొండపనాయుడు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. అదేవిధంగా మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేసి స్వాతంత్ర పోరాట వీరుల గురించి స్మరించుకున్నారు. పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగరవేసి విద్యార్థులకు చాక్లెట్లను పంచిపెట్టారు,అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి స్వాతంత్ర పోరాట వీరుల వేషధారణతో పలు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాడ ఎస్సై కే కొండప్ప నాయుడు మరియు పోలీస్ సిబ్బంది, తాసిల్దార్ శరత్ బాబు, విద్యాశాఖ అధికారి మల్లికార్జునరావు , కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ , జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం లు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కుప్పం, మేజర్ న్యూస్:** భారత స్వాతంత్ర దినోత్సవము సందర్భంగా శుక్రవారం కుప్పం పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారామ్ లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాల విముక్తికై ప్రాణత్యాగం చేసిన అమరవీరులను త్యాగ ఫలమే స్వాతంత్ర్య దినోత్సవమని తెలిపారు.నేడు అమరవీరుల త్యాగ ఫలాన్ని స్మరిస్తూ, అందరం దేశభక్తిని ఐక్యతను మరింత పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, రెస్కో చైర్మన్ ప్రతాప్, మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ సుధీర్, కౌన్సిలర్లు జాకీర్ భాష, దాము, ఎం ఆర్ సురేష్, తిరుపతి గంగమ్మ గుడి డైరెక్టర్ నరేష్, సిసి అశోక్ బాబు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్త్రీ శక్తి పథకం మహిళలకు ఓ వరములాంటిది

### - ఉచిత బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే అమర్
### - మహిళలతో కలసి బస్సులో ప్రయాణం..
### ఉచిత టికెట్లు పంపిణి



**పలమనేరు, మేజర్ న్యూస్:** ప్రతీ పేద, మధ్యతరగతి మహిళకు స్త్రీ శక్తి పథకం ఓ వరములాంటిదని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా చేపట్టిన శ్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో కూటమి నాయకులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలకు ఆయన ఉచిత బస్సు టికెట్లను అందజేసి వారితో కలసి కొంత దూరం ప్రయాణించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి విలేకర్ల తో ఆయన మాట్లాడుతూ....కూటమి ప్రభుత్వం "సూపర్ స్త్రీ %ం%సిక్స్" హామీల్లోభాగంగా మహిళలకు ఇచ్చిన "స్త్రీశక్తి" ఉచిత బస్సుప్రయాణం హామీని నెరవేర్చిందన్నారు. "స్త్రీశక్తి" ఉచిత బస్సుప్రయాణం క్రింద రాష్ట్రానికి చెందిన మహిళలు, బాలికలు ట్రాన్స్జెండర్లుఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పించారన్నారు. పల్లెవెలుగు,అల్ట్రాపల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ,ఎక్స్ప్రెస్, మెట్రోఎక్స్ప్రెస్ ప్రయాణించేందుకు అవకాశంకల్పించడం జరిగిందని తెలిపారు. "స్త్రీశక్తి" పథకం కింద ఉచిత బస్సుప్రయాణం సౌకర్యాన్నివినియోగించుకునేందుకు మహిళలు ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను ఐ.డి. ప్రూఫులుగా చూపిస్తేచాలు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా బస్సుప్రయాణం చేయవచ్చన్నారు. "స్త్రీశక్తి" పథకం అములుకు నెలకు రూ.162 కోట్లుఅనగా ఏడాదికి దాదాపు రూ.1,942 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని రోజుకు దాదాపు 26.95 లక్షల మందికి లబ్ధిచేకూరనుందని వివరించారు.. "స్త్రీశక్తి" పథకం,(ఉచిత బస్సుప్రయాణం) అమలులో మహిళా కండక్టర్లకు బాడీ కెమెరాలు, బస్సులలో సీసీ కెమెరాలు అమర్చడం ద్వారా మహిళల, బాలికల భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆనందం వ్యక్తం చేశారు. ఉద్యోగానికి, ఇతర పనులకు బయటకు వెళ్లేమహిళలకు, స్కూల్ కి స్కూలుకు వెళ్లేబాలికలకు బస్ ఛార్జీల భారం తప్పింది.మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం కల్పిస్తోన్నదని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన స్త్రీశక్తిపథకం ప్రతీ పేద, మధ్యతరగతి మహిళకు ఇది వరములాంటిదిగా అభివర్ణించారు. రాష్ట్రవ్యాప్తంగా 74 శాతం ఆర్టీసీ బస్సుల్లోఉచిత ప్రయాణం కల్పిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రతి ఒక్క మహిళ ఆదరించాలని ఆయన కోరారు.కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చిన స్త్రీశక్తిపథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతీ నెలకు 1000 నుండి 3000 రూపాయల ఆదా అవుతుందని పేర్కొన్నారు. ఇంత పెద్ద పథకం అమలు చేయడం ఆర్థికంగా కష్టమని తెలిసినా మహిళల కోసం ముందుకు వచ్చి స్త్రీశక్తి పథకం అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ప్రతి మహిళకు ఉచిత బస్ ప్రయాణం కల్పించడంతో రాష్ట్రంలోని ప్రతీ మహిళా హృదయం నేడు ఆనందంతో నిండిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతో పాటు ఆర్టీసీ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## శ్రీకాళహస్తిలో మహిళలకు ఉచిత బస్సు ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజయవాడలో ప్రారంభించగా శ్రీకాళహస్తిలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఆర్టీసీ ప్రాంగణంలో తొలి బస్సును ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నడిపి ప్రారంభించారు. మొదటి స్త్రీ శక్తి బస్ టికెట్ మాతృమూర్తి బొజ్జల బృందమ్మకి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల





సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ కావడంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు చాలా సంతోషంగా ఉండారని తెలిపారు. శ్రీకాళహస్తిలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఏ విధంగా అయితే పాలన సాగించారు అదేవిధంగా పాలన సాగిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, రౌడీయిజాన్ని ఉక్కు పాదంతో అణిచివేసామని ప్రజలకు సంక్షేమం, మౌలిక వసతులు కల్పించడం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రవాణా అధికారులు పాల్గొన్నారు.

## సుబ్రమణ్య స్వామి ఆలయంలో భరణి కృతిక వేడుకలు

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం కుమారగిరిపై వెలసిన వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో భరణి కృత్తిక సందర్భంగా ఆలయంలో భరణి అభిషేకం ధూప దీప నైవేద్య ము ఆరాధన, సాయంత్రం ఉత్సవమూర్తులు పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఉభయ దాతలుగా లోకనాథం నాయుడు జయమ్మ, బాలసుబ్రమణ్యం యాదవ్ శాంతి, చంద్రారెడ్డి రాధారమని, ఆనందబాబు విమల, కార్యనిర్వకాధికారి కృష్ణ నాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రవి యాదవ్, రాజశేఖర్, శశిధర్ రెడ్డి, చిరంజీవి రెడ్డి అర్చకులు భక్తులు పాల్గొన్నారు.





## 17న ఉచిత మెగా వైద్య శిబిరం

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో 17వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు స్థానిక నెహ్రూ మునిసిపల్ గ్రౌండ్ నందు మెగా ఉచిత శిబిరం నిర్వహించబడును. ముఖ్యంగా ఈ కార్యక్రమం సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ మాజీ మంత్రి డాక్టర్ పరసారత్నం శ్రీమతి అయిదవ వర్ధంతి సందర్భంగా ఈ యొక్క ఉచిత వైద్య శిబిరానికి తిరుపతి నగరంలో ఉన్నటువంటి ప్రముఖ కార్పొరేట్ హాస్పిటల్ వైద్య నిపుణులతో పాటు ప్రభుత్వ ఆధ్వరంలో నిర్వహించబడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడపబడుతున్న హాస్పిటల్ నిష్ణాత్తులైనటువంటి అన్ని రకాల జబ్బుల కోసం పేదలకి ఉచిత వైద్యాన్ని అందించబోతున్నారు.ఈ సదవకాశాన్ని తిరుపతి నగరంలో ఉన్నటువంటి పేదలు,అదేవిధంగా జిల్లాలో ఉన్నటువంటి పేద ప్రజలందరూ కూడా ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ఫౌండేషన్ ద్వారా తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ అతిథులుగా ఆంధ్రప్రదేశ్ పట్టణ మునిసిపాలిటీ పరిపాలన శాఖ మాత్యులు బాల వీర ఆంజనేయ స్వామి, తెలంగాణ కార్మిక శాఖ మాత్యులు డాక్టర్ వివేక్, అధికారులు, ఉన్నతాధికారులతో పాటు,ప్రముఖ రాజకీయ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ మెగా వైద్య శిబిరానికి ప్రజలు తరలి రావాల్సిందిగా పిలుపునిచ్చారు.



## దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన నవీన్, భువన్‌లు

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్ :** తిరుపతి పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని బిజెపి నేత, మాజీ కౌన్సిలర్ నవీన్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ పి భువన్ కుమార్ రెడ్డి లు శుక్రవారం పద్మావతి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతిలోని దేవాదాయ శాఖ పరిధిలోని వివిధ దేవాలయాలకు టిడిపి బిజెపి జనసేన పార్టీలో కష్టపడి పనిచేసిన నాయకులకు పదవులు వచ్చేలా చూడాలని మంత్రిని వారు కోరారు. వీలైనంత త్వరగా ఆలయాల పాలకవర్గాలను నియమించినట్టు మంత్రి రామనారాయణరెడ్డి వారికి చెప్పినట్టు పేర్కొన్నారు.

## ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా సబ్ రిజిస్టర్ సుబ్రహ్మణ్యంకు ప్రశంస పత్రం

**పలమనేరు, మేజర్ న్యూస్:** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఏపీ రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ వీరి ఇద్దరి చేతుల మీదుగా పలమనేరు స్టాంపుల రిజిస్ట్రేషన్ శాఖ అధికారి సుబ్రహ్మణ్యం కు ప్రశంస పత్రం అందడం జరిగింది. ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.



## సీఎంఏలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సీఎంఏ తిరుపతి చాప్టర్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా అంతర్జాతీయ అథ్లెట్ మునీర్ అహ్మద్ షేక్, ముఖ్య అతిథిగా చాప్టర్ చైర్మన్ సీఎంఏ డాక్టర్ ఆల పార్థసారథి హాజరై జాతీయ పథకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో చాప్టర్ కి సంబంధించిన మేనేజింగ్ కమిటి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**వీక్షా స్కూల్‌లో.....**

మేజర్ న్యూస్: వీక్షా స్కూల్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశభక్తి ఉట్టిపడేలా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ కొరస్పాండెంట్ డా.ఆర్.కె.రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆర్.కె.విమల దేశ భవిష్యత్తు నేటి తరం యువతలోనే ఉందని, క్రమశిక్షణ నైపుణ్యంతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు నృత్యాలు నాటికలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఇందులో విద్యార్థులు తల్లిదండ్రులు స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకి కుప్పం ప్రజలకు ఆహ్వానం

**కుప్పం, మేజర్ న్యూస్:** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు కుప్పం పట్టణ ప్రజలను ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. కుప్పం ప్యాలెస్ రోడ్ లోని జమీందార్ బంగళా వద్ద ఆగస్టు 16 వ తేదీ నుండి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మొదలు పెట్టి ఈ నెల 21 వ తేదీ వరకు 5 రోజులు పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించునున్నట్లు వారు తెలిపారు. చివరిగా 21 వ తేదీ మధ్యాహ్నం 1 గంటలకు ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి – ఇందూ జ్ఞాన వేదిక కుప్పం కమిటీ అధ్యక్షులు, సభ్యులు కృష్ణ, ప్రకాష్, కృష్ణారెడ్డి, శరవణ, రాజ్ కుమార్, కృష్ణమూర్తి, ఇందిరా, వెంకటలక్ష్మి, పూజ, మైత్రి లు పాల్గొన్నారు.



## చిత్తూరులో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరం లోని ఆర్టీసీ బస్టాండ్ లో శుక్రవారం సాయంత్రం స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం బస్సులో మంత్రి, చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ లు బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ లో భాగంగా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని సుమారు 2.6 కోట్లమంది మహిళలు ఆడపిల్లలు ట్రాన్స్ జెండర్ల కు ఐదు రకాల ఆర్టీసీ బస్ సర్వీసులో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ పలువురు ఆర్టీసీ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రతిభ కనబరిచే విద్యార్థులకు కెనరా బ్యాంకు ఆర్థిక చేయూత

**- ఉపకార వేతనాల పంపిణీలో కెనరా బ్యాంక్ మేనేజర్**

**సత్యవేడు మేజర్‌న్యూస్:** పాఠశాలలో చదువుతూ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు తమ బ్యాంకు ఉపకార వేతనాల ద్వారా ఆర్థిక చేయూత అందిస్తుందని తిరుపతి జిల్లా సత్యవేడు కెనరా బ్యాంక్ మేనేజర్ కార్తీక్ రెడ్డి చెప్పారు.స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం సత్యవేడు బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం భారతి ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులకు ఆయన ఉపకార వేతనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ మేనేజర్ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ తమ బ్యాంకు ప్రతి ఏడాది పాఠశాల చదువుతూ ప్రతిభ కనపరుస్తున్న విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఉపకార వేతనాలను అందిస్తున్నట్టు ఆయన గుర్తు చేశారు.ఇందులో భాగంగానే గత సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆరు మంది విద్యార్థినులకు ఉపకార వేతనాలను మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ నేపథ్యంలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతూ అత్యధిక మార్కులు సాధించిన 6 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు 24 వేల రూపాయలను అందించామన్నారు. కాగా 6వ



తరగతి విద్యార్థిని అనుదీప్తి,7వ తరగతి విద్యార్థినులు జ్యోతిక జయశ్రీ,లకు ఒక్కొక్కరికి3,000 రూపాయలు 8వ తరగతి విద్యార్థిని తర్నిక 9వ తరగతి విద్యార్థి చామిని పదవతరగతి విద్యార్థిని ఎంఏంజల్ ఒక్కొక్కరికి 5,000 రూపాయలు చొప్పున ఉపకార వేతనాలను బ్యాంకు మేనేజర్ కార్తీక్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు అధికారులు ప్రకాష్,భారత్,ఆచారి వెంకటేశులు ఉపాధ్యాయులు మస్తాన్,సుజాత,అశోక్, పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీ నాయుడు కు ప్రత్యేక ప్రతిభా పురస్కారం

**– తిరుపతి తారకరామ స్టేడియంలో నిర్వహించిన 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు.**




**సత్యవేడు మేజర్ న్యూస్:** విధి నిర్వహణలో ప్రత్యేక ప్రతిభ చూపిన సత్యవేడు సీఐ మురళి నాయుడు కి స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో ప్రత్యేక ప్రతిభా పురస్కారం ( ప్రశంస ) అందుకున్నారు. ప్రాణాలు, ఆస్తులను కాపాడటంలో, నేరాలను నిరోధించడంలో లేదా నేరస్తులను అరెస్టు చేయడానికి విధి నిర్వహణలో ప్రదర్శించిన శౌర్యం, తెగువ ఆధారంగా జిల్లా కలెక్టర్ లో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక ప్రశంస పత్రం అందుకున్న సీఐ మురళి నాయుడు సంతోషం వ్యక్తం చేశారు.

స్వతంత్ర దినోత్సవం సందర్భంగా విధినిర్వహణలో ఉత్తమ సేవలకు గాను సత్యవేడు సీఐ మురళి నాయుడు కి ప్రశంసా పత్రాన్ని అందించిన మంత్రి ఆనం నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు ఎస్పీ వీ హర్షవర్ధన్ రాజు,ప్రత్యేక అభినందనలు తెలిపిన సత్యవేడు ప్రజలు.

## వేలం పాట ద్వారా పంచాయతీకి 8. 38 లక్షలు ఆదాయం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం వారపు సంత మరియు గదులకు జరిగిన వేలంపాట ద్వారా పంచాయతీకి 8. 38 లక్షలు ఆదాయం సమకూరినట్లు వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శి కోదండరామిరెడ్డి శుక్రవారం తెలిపారు. వెదురుకుప్పం వారపు సంత ద్వారా ఒక లక్ష 81 వేల 500 రూపాయలు, నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ 11 గదులకు సంబంధించి నేలకు 65 వేల 500 రూపాయలు, ఓల్డ్ షాపింగ్ కాంప్లెక్స్ 10 గదులకు సంబంధించి నెలకు 28100 రూపాయలు సమకూరినట్లు వెల్లడించారు. వేలంపాట 7 నెలలకు సంబంధించినదని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బాలసుబ్రమణ్యం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వాడవాడల ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

రామచంద్రపురం మండలంలో వాడవాడల ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ మధుసూదన్ రావు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ ఈశ్వరయ్య సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్ విండో అధ్యక్షులు జనార్ధన్ చౌదరి టిడిపి మండల అధ్యక్షులు తిరుమలరెడ్డి లో ఆయా పాఠశాలలో ఎస్ఎంసి చైర్మన్లు పతాకావిష్కరణ చేసి స్వీట్లు పంచిపెట్టారు.



## మహాలక్ష్మి అమ్మవారికి అభిషేకం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయం ఆవరణలో ఉన్న మహాలక్ష్మి అమ్మవారికి శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకునే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్, సిబ్బంది అర్చకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రోప్స్ సంస్థ సేవలకు అరుదైన సత్కారం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా లోని బంగారుపాళ్యం మండలంలోని గ్రామీణ సంస్థ పేదరిక నిర్మూలనకు రోప్స్ సంస్థ చేస్తున్న కృషికి గాను శుక్రవారం జిల్లా అధికారిక స్వాతంత్ర్య వేడుకల్లో రోప్స్‌సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కె ధనశేఖరన్ డా. లత రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌లు ప్రశంసా పత్రాన్ని అందించి సత్కరించారు. ఆ సంస్థ వ్యవస్థాపకులు ధనశేఖర్ మీడియాతో మాట్లాడుతూ 1989లో డాక్టర్ కె. ధనశేఖరన్, డాక్టర్ పి. శ్రీ లత సామాజిక సేవాతత్పరుల ఆధ్వర్యంలో ఏర్పడిన రోప్స్ సంస్థ దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తమిళనాడు కేరళ రాష్ట్రాల్లో గ్రామాలలో పేదరిక నిర్మూలన సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారిస్తూ రోప్స్ పంచాయతీ రాజ్ చొరవలను బలోపేతం చేయడానికి వివిధ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడానికి పనిచేస్తోంది. ముఖ్యంగా అత్యంత పేద ప్రజలకు, ముఖ్యంగా మహిళలు పిల్లలకు సాధికారత అభివృద్ధి కోసం, అవగాహన విద్య, నోట్ పుస్తకాలు, పేద పిల్లలకు బట్టలు పంపిణీ, బాలికలు, మహిళలు పిల్లలకు టైలరింగ్, కంప్యూటర్ బ్యూటీషియన్ శిక్షణ వంటి ఉద్యోగ ఆధారిత కోర్సులు, వారి విద్య కోసం పిల్లలకు ఆర్థిక సహాయం, ఆదాయ ఉత్పత్తి కోసం చిన్న వ్యాపారాలకు ఆర్థిక సహాయం, వికలాంగ పిల్లలకు ఆర్థిక సహాయం, ఉచిత కంటి శిబిరాలు, పేద వికలాంగ పిల్లలు పెంపుడు జంతువులకు ఉచిత వీల్ చైర్ల పంపిణీ, ప్రారంభ అభ్యాస కేంద్రాలు, పిల్లల కోసం సృజనాత్మక అభ్యాస కేంద్రం, చెట్ల పెంపకం మొదలైనవి, వేలాది మంది పేద పిల్లలు సమాజ ప్రజలు ప్రయోజనం పొందేలా రోప్స్ సంస్థ సేవలు కొనసాగుతున్నాయి. ప్రధానంగా బాలల హక్కుల పరిరక్షణ, బానిస కార్మికుల రక్షణ పునరావాసం, బాలికల విద్య, విపత్తుల నిర్వహణ, పునరావాస సేవలు, దళిత గిరిజన ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పనిచేస్తోందని తెలిపారు.



## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

**మృతదేహంతో విద్యుత్ ఆఫీసు ముందు ధర్నా**

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** లారీలో జెసిపిని తీసుకు వెళ్తుండగా చౌడేపల్లి మండలం కరణం వారి పల్లి దగ్గర విద్యుత్ తీగలు తగలడంతో సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి మృతి చెందాడు కుటుంబ సభ్యులు మృతదేహాన్ని పుంగనూరు విద్యుత్ కార్యాలయం వద్ద ఉంచి ధర్నా నిర్వహించారు.



## అట్టహాసంగా స్త్రీశక్తి పథకం ప్రారంభం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడులో స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అట్టహాసంగా ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలకు బస్సులో రాయితీ (జీరో) టికెట్టును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అందజేశారు. అనంతరం మహిళల ఉచిత ఆర్టీసీ బస్సుకు గుమ్మడికాయతో దిష్టి తీసి, పూజలు అనంతరం ఎమ్మెల్యే జండా ఊపి బస్సు సర్వీసును ప్రారంభించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల మేరకు శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం తహశీల్దారు, ఎంపీడీఓ, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని ఎన్జీవో కాలనీలోని జనసేనపార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి,బత్తిన మధుబాబు, బాబ్జి ఆనంద్ బాలిశెట్టి కిషోర్ నీలాద్రి ఉషా మాధవరావు ఆముదాల వెంకటేష్ దూది శివ,దూది రమేష్, ఆల్వార్ మురళి,కూరపాటి సురేష్ తిరుత్తని వేణుగోపాల్, శ్రీనివాస్ సుబ్బారావు కొండ రాజ్మోహన్, మంజు పాల్గొన్నారు.



# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## తిరునగరిలో రెపరెపలాడిన జాతీయ పతాకం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుపతి నగరంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వేడుకగా జరుపుకున్నారు. నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అందరికీ స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.



**జాతీయ సంస్కృత వర్సిటీలో...** స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో నేటి యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని జాతీయ సంస్కృత వర్సిటీ వీసీ జీవిఎస్ఆర్ కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం 79వస్వాతంత్ర్యదినోత్సవాని వర్సిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ భారత్ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచి ప్రపంచదేశాలకు మార్గదర్శిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్లా, రిజిస్ట్రార్ కె.వెంకటనారాయణ రావు, కోఆర్డినేటర్ గా అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ వి సేతురాం, డా.సి.గిరి కుమార్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

**వెటర్నరీ వర్సిటీలో....** శ్రీవెంకటేశ్వర పశువైద్య కళాశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి వర్సిటీ విసి రమణ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే నాడు మనకి స్వాతంత్రం లభించిందన్నారు. భారతదేశంలో గొప్ప నాగరికత సర్వమత సమానత్వం స్వేచ్ఛ కలిగి ఉందని, దేశం మనకేమిచ్చిందని కాక దేశానికి మనం ఏం ఇచ్చామన్న ఆలోచనలో మనందరిలో రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



**ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కళాశాలలో...** శ్రీగోవిందరాజ స్వామి ఆర్ట్స్ కళాశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సత్యనారాయణ హాజరై జాతీయ పతాకాన్ని ఎగరవేసి గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో వైస్ ప్రిన్సిపాల్ పరమేశ్వర, పిడి కుమార్, అధ్యాపక,అధ్యాపకేతర బృందం, హాస్టల్ సిబ్బంది, ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్స్, నూతనంగా ఎన్నికైన యూనియన్‌సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**శ్రీపద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో...** శ్రీపద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిల్ ఇంచార్జ్ డా.బి జ్యోతి, డా. హేమారాణి, డా.సునీత, డా.వసుధ, విజయ, నాగపద్మ, ఎన్‌సిసి కోఆర్డినేటర్ సిహెచ్ సుహాసిని, డా.జయశ్రీ, డా.కస్తూరి, డా.శోభ, డా.ప్రవీణ, డా.శ్రీలత, డా.పద్మిని, డా. శ్రీనివాసులు, డా.విజయ్, కుమారి ప్రవల్లిక, సుధాకర్, అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

**శ్రీపద్మావతి జూనియర్ కళాశాలలో...** శ్రీపద్మావతి జూనియర్ కళాశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి భువనేశ్వరి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందన స్వీకరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ డా.స్నేహలత, డా.జయమ్మ, విజయ, డా.శారద, శిరీష, అధ్యాపకులు, కళాశాల, హాస్టల్ సిబ్బంది, ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

**శ్రీరామ కళాశాలలో...** కరకంబాడి రోడ్డు లోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం. రామిరెడ్డి, డైరెక్టర్స్ మన్నెం రామసుబ్బారెడ్డి, మన్నెం అరవిందుకుమార్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

**కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్టు కార్యాలయంలో...** గాంధీ రోడ్డులోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్టు కార్యాలయం వద్ద శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి. రాయులు ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వ హించారు. ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ హాజరై వారితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ట్రస్టు కార్యాలయం వద్ద పేద మహిళలకు అన్నదానం వస్త్రదానం గొడుగులు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో బండి మధు సూదన్ రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం రెడ్డి, ఉమాపతి, నాయుడు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



**సుదహా హైస్కూల్లో...** రాయల్ చెరువు రోడ్డులోని సుదహా హైస్కూలులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా కరెస్పాండెంట్ డా.కోడూరు బాల సుబ్రమణ్యం హాజరై జాతీయ జెండా ను ఆవిష్కరించారు. స్కూల్ విద్యార్థు లు స్వాతంత్ర సమరయోధుల వేష ధారణలో నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డా నీలిమ, ప్రధానోపాధ్యాయులు మధు, డైరెక్టర్స్ కవిత, దుర్గ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

**ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో....** ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరి బాల సుబ్రమణ్యం, రాష్ట్ర అధికార ప్రతినిధి పోడవాక చందు, జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందన స్వీకరించారు.











## దేశభక్తి గీతం ఆవిష్కరించిన చిత్తూరు ఎంపీ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దేశ సరిహద్దుల్లో సైనికులు విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను ఇతివృత్తంగా చేసుకొని ఐరాల మండలం పాటూరు గ్రామానికి చెందిన జయచంద్ర అనే యువకుడు రూపొందించిన సైనికా ఓ సైనిక అనే గీతాన్ని శుక్రవారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమల్ల ప్రసాదరావు తన కార్యాలయంలో లాంచనంగా ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ ఆగస్టు 15 సందర్భంగా దేశభక్తి గీతాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. దేశ సరిహద్దుల్లో సైనికులు ఎదుర్కొంటున్న సమస్యలను అలాగే వారు చేస్తున్న సాహసాలను కళ్లకు కట్టినట్లు చూపించడం అందుకు తగ్గట్టు గీత రచయిత గేయాన్ని రాయడం పాడడం వంటివి అద్భుతంగా ఉందని కితాబు ఇచ్చారు. అనంతరం గేయ రచయిత యాక్టర్ దర్శకత్వం వహించిన పాటూరి జయ చంద్ర మాట్లాడుతూ స్వతహాగా దేశ భక్తుడని దేశ సరిహద్దుల్లో సైనికులు ఎదుర్కొంటున్న సమస్యలను పై తాను స్పందించి వారికి ఒక బహుమతిగా ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



## ఉత్తమ సేవ పురస్కారం సుమశ్రీ

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** 79 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ విభాగంలో సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న సుమశ్రీకి జిల్లా స్థాయి ఉత్తమ సేవ అవార్డు లభించింది. తిరుపతి జిల్లా వైద్య అధికారి చేతుల మీదుగా అందుకున్నారు. ఆమె మాట్లాడుతూ ఉత్తమ సేవా అవార్డు రావడం ఆనందంగా ఉందని అన్నారు. వైద్యాధికారి, ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



## స్వాతంత్ర వేడుకల్లో విశ్వం విద్యార్థులు ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** తారకరామా స్టేడియం వేదికగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విశ్వం విద్యా సంస్థల విద్యార్థులు అద్భుతమైన నృత్య ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విశ్వం విద్యార్థులు ప్రతిభను అభినందించి అవార్డులను అందజేశారు. అలాగే జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు విద్యార్థులు ప్రతిభను అభినందించారు. స్టేడియంలో విశ్వం విద్యార్థుల ప్రదర్శనను పలువురు అభినందనలతో ముంచేత్తారు.




## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ పరిపాలన భవనం ముందు ఏర్పాటుచేసిన త్రివర్ణ పతాకాన్ని ఈవో బాపిరెడ్డి ఆవిష్కరించారు. త్రివర్ణ పతాకం ముందు ఏర్పాటుచేసిన భరత మాత చిత్రపటానికి పూజలు నిర్వహించారు. స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఈఈ మురళీధర్ రెడ్డి, మోహన్ ఏఈఓలు హేమమాలిని, శ్రీనివాస్ రెడ్డి, డిఈ రవి, పర్యవేక్షకులు శ్రీహరి, ఎస్పీఎఫ్ సిబ్బంది, ఆలయ పురోహితులు పాల్గొన్నారు.



## స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో స్త్రీ శక్తి పథకాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదుగా ప్రారంభించారు. డిపో ఇంచార్జ్ మేనేజర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ లో ప్రారంభించిన స్త్రీ శక్తి కార్యక్రమాన్ని బస్టాండ్ ఆవరణలో ప్రజలతో కలిసి ఎమ్మెల్సీ వీక్షించారు. అనంతరం పూజా కార్యక్రమాన్ని నిర్వహించి స్త్రీ శక్తి పథకాన్ని కుప్పం మహిళలకు అందుబాటులోనికి తీసుకువచ్చిన ఆయన మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తోందన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని మహిళలకు, ట్రాన్స్ జెండర్ లకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు నెంబర్ వైద్యం శాంతారాం, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, స్థానిక టిడిపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



## సగర్వంగా ఎగిరిన త్రివర్ణ పతాకం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో ఇతర సంస్థల్లో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జడ్పిటిసి సభ్యులు సుబ్బారెడ్డి తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్, మండల అధికారులు పాల్గొన్నారు. అబ్బాబట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో జరిగిన స్వాతంత్ర వేడుకల్లో జనసేన పార్టీ నాయకులు మైనంపాటి చలపతి, మల్లికార్జున్, సురేష్, యుగంధర్, సుధాకర్, హేమలత పాల్గొన్నారు.





## విశ్వంలో హైస్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జీవకోనలోని విశ్వం హైస్కూల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వం విద్యా సంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వనాద రెడ్డి జాతిపిత గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఇందులో విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన రెడ్డి, కరస్పాండెంట్ తులసి విశ్వనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్**
**ఓజిలి హైస్కూల్లో పదవ తరగతి టాపర్లకు సన్మానం**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులు ఉన్నత చదువుల్లో మరింత రాణించాలని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ పేర్కొన్నారు. 2024-25 వ సంవత్సరానికి సంబంధించి అత్యధిక మార్కులు సాధించిన విద్యా ర్థులను, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆ విద్యకమిటీ చైర్మన్ అనిత, వైస్‌చైర్మన్ జాన్సన్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు శారద,ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి సంబంధించి పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన 2024-25 పదవ తరగతి కి సంబంధించిన టాపర్లు పఠాన్ ఫాయిజా, టి. శ్రీహరి, కె.స్వర్ణ టాపర్లకు రిటైర్డ్ ఉపాధ్యాయురాలు వేముల ప్రభావతి, వైస్ చైర్మన్ జాన్సన్ కుమార్, వేముల జయపాల్ మెమోరియల్ ప్రతిభ అవార్డు కింద టాపర్లకు మొదటి టాపర్ కు మేమెంటో 10 16, రెండవ టాపర్ కు మెమెంటో 516, మూడో టాపర్ కు మేమెంటో 516, అలాగే రిటైర్డ్ ఉపాధ్యాయులు సంపత్ కుమార్ మొదటి టాపర్‌కు 2000 రూపాయలు, రెండవ టాపర్‌కు 1500 రూపాయలు, మూడవ టాపర్ కు వెయ్యి రూపాయలు టాపర్లు అందజేశారు. హిందీ ఉపాధ్యాయురాలు జి మురుగేశ్వరి మొదటి టాపర్ పఠాన్ ఫాయిజా బ్యాగ్ ఒకటి, మెమెంటు అందజేశారు. జీవశాస్త్రం ఉపాధ్యాయురాలు పి.గీత మొదటి టాపర్ కు మూడు వేల రూపాయలు, రెండవ టాపర్ కు 2000 రూపాయలు, మూడవ టాపర్‌కు వెయ్యి రూపాయలు మెమెంటోస్ అందజేసే శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంగ్ల ఉపాధ్యాయులు వి.మురళి మొదటి టాపర్ పఠాన్ ఫాయిజాకు ట్రావెల్ బ్యాగు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. కోచర్ల మాల్యాద్రి జ్ఞాపకార్థంగా మెమోరియల్ ప్రతిభ అవార్డులు కింద వెండి మెమెంటోలు ఆయన సతీమణి శారద తదితరులు చేతుల మీదుగా టాపర్లకు అందజేశారు. అనంతరం వారిని సన్మానించారు. పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అభినందన సభలో తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఇతర విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని, విద్యార్థులు తమ లక్ష్య సాధనకోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతిభకు మార్కులు మాత్రమే ప్రామాణికం కాదని. వారి ప్రతిభకూడా ముఖ్యమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, ప్రధానోపాధ్యాయులు శారద, విద్య కమిటీ చైర్మన్ అనిత, వైస్ చైర్మన్ జాన్సన్ కుమార్, రిటైర్డ్ ఉపాధ్యాయులు సంపత్‌కుమార్, ప్రభావతి, ఉపాధ్యాయులు, విద్యార్థిని ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం తిరుపతి జిల్లా రూరల్ అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి,వందన సమర్పణ చేసి,జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆలయ ప్రాంగణం నుండి ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని పడమటి వీధిలోని పార్కులో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. అలాగే నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ కూడలిలోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగం చేసిన మహనీయులను స్మరించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి నాగరాజు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర సహాయ కార్యదర్శి కనుమర్లపూడి సురేష్, ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడూరు కిరణ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం నాయకులు మునగాల కృష్ణారావు, యచ్చ లక్ష్మీనారాయణ,కొంజేటి వెంకటేష్ బాబు,నాయుడుపేట ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# వాడవాడలా రెపరెపలాడిన మువ్వల జెండా

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం పెనుమూరు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలు కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా చేపట్టారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పాఠశాలలు కళాశాలలను రంగు రంగుల కాయతాల తో ఎంతో సుందరంగా అలంకరించారు. అదేవిధంగా పెనుమూరు రెవిన్యూ కార్యాలయంలో తాసిల్దార్ శ్రావణ్ కుమార్, విద్యుత్ కార్యాలయంలో ఏఈ తులసి ప్రసాద్, సామాజిక ఆరోగ్య కేంద్రంలో మండల విద్యాధికారి శ్రీధర్ బాబు, మండల వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి2 భాస్కర్ నాయుడు, పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ మనోహర్, అదేవిధంగా పలు కార్యాలయాల్లో అధికారులు జాతీయ పథకాన్ని ఆవిష్కరించి తమ దేశభక్తిని చాటుకున్నారు. అలాగే పెనుమూరు లోని పలు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు లోని స్వాతంత్ర సమరయోధుల వేషధారణతో అలరించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థుల చేత జాతీయ గీతాలు పాడించి తమ దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం కార్యాలయాలోని సిబ్బందికి, విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.



